www.prajaswaramdaily.com
# ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
మెదక్ | సంపుటి : 17 | సంచిక : 286 | పేజీలు : 16 | వెల : 1
Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | బుధవారం 26-06-2024

MHR TV
www. mhrtv.com


ఢిల్లీలో కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాతో సమావేశమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## నిధులు విడుదల చేయండి

### హస్తినలో రెండో రోజు సీఎం రేవంత్ కీలక భేటీలు

- ఎన్ హెచ్ఎం కింద నాలుగు త్రైమాసికాలకు రూ.323.73 కోట్ల బకాయిలు
- రాష్ట్రంతో పాటు కేంద్ర వాటాను కూడా మేమే భరిస్తున్నాం 2
- రహదారుల విస్తరణకు రక్షణ శాఖ భూములు బదలాయించాలి
- వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతులను పునరుద్ధరించాలి
- కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, జేపీ నడ్డాకు వినతి



### రైల్‌రోకోలో నేను లేను

## విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయండి

నాపై అక్రమంగా కేసు పెట్టారు

2011 నాటి రైల్వే ట్రైబ్యునల్ కేసులో హైకోర్టు స్టే 2

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఊరట

ఛత్తీస్‌ఘడ్ నుంచి నిబంధనల ప్రకారమే విద్యుత్ కొనుగోళ్లు

కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

హైకోర్టులో పిటిషన్ వేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

## సింగరేణి రగడ

### బొగ్గు గనుల వేలంపై రాజకీయ దుమారం





- బీజేపీ, కాంగ్రెస్ లు ప్రైవేటీకరణకు కుట్ర చేస్తున్నాయని బీఆర్ఎస్ ఆరోపణ
- తమ హయాంలో వేలాన్ని వ్యతిరేకించామని వాదన
- బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయం వల్లే సింగరేణికి అన్యాయం జరిగిందని రెండు పార్టీల ఎదురు దాడి
- తమ సన్నిహితులను మేలు చేసేందుకే వ్యతిరేకించిందంటూ కౌంటర్ 2
- సమావేశాలు, సోషల్ మీడియాలో సవాళ్లు.. ప్రతిసవాళ్లు
- రేవంత్, కేసీఆర్ మధ్య మాటల యుద్ధం
- కేంద్ర ప్రభుత్వం వేలం విధానాన్ని ప్రవేశపెట్టడంతో ఎంటరైన ప్రైవేటు సంస్థలు

## నాడు కారుకూతలు.. నేడు అన్నీ కోతలు

### రాష్ట్రంలో కాంగ్రెస్ వైఫల్యంపై అధిష్టానమే కమిటీ వేసింది



తెలంగాణ నిరంతర జ్వాల.. దాన్ని కాపాడుకుంటాం

మీరిచ్చిన హామీలు అమలు సాధ్యం కానివి

రెండు నెలలుగా పింఛన్ ఇవ్వడం లేదు 3

రైతుబంధు కోసం ఇంకెన్నాళ్లు ఎదురుచూపులు

మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



## రైతు భరోసాను పకడ్బందీగా అమలు చేస్తాం

- రైతుల అభిప్రాయాల మేరకే సాయం అందిస్తాం
- సోషల్ మీడియాలో వచ్చే ఫేక్ న్యూస్ నమ్మొద్దు
- కష్టమైనా రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతాం
- వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు 3
- కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ రైతులతో వీడియో కాన్ఫరెన్స్

## తమిళనాడు ఎంపీ తెలుగులో ప్రమాణ స్వీకారం 3

- ఉమ్మడి మహబూబ్ నగర్ , రంగారెడ్డి జిల్లాల్లో అమలు
- కరెంట్ ఫిర్యాదుల పరిష్కారానికి త్వరలో స్పెషల్ డ్రైవ్ 3
- విద్యుత్ షాక్ మృతులకు పరిహారంపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటాం
- ఇబ్బందులుంటే 1912కు ఫోన్ చేయండి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ట్రాన్స్ కో ఎస్సీలతో సమీక్ష నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం

## మార్చి నుంచి జీరో విద్యుత్ బిల్లు

## నా భవిష్యత్తును కాలమే నిర్ణయిస్తుంది

### ఇన్నేళ్లూ ఎవరి మీద కొట్లాడానో వారినే నాతో చెప్పకుండా పార్టీలో చేర్చుకున్నారు



నలభై ఏండ్ల సీనియారిటీకి అధిష్టానం ఇచ్చే గౌరవమిదేనా..? 2

ఎమ్మెల్సీకి రాజీనామా చేసి ప్రజలతో మమేకమవుతా

పార్టీ మారే ఆలోచన లేదు..

కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి


ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపైనా నారాజ్

### ఆదానీ ఆదాయం గంటకు రూ.42 కోట్లు




సంవత్సరం వ్యవధిలో 48 బిలియన్ డాలర్లు పెరుగుదల

బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ నివేదిక 3



## నేడు స్పీకర్ ఎన్నిక

- డిప్యూటీ స్పీకర్ పదవి ఇవ్వాలని ప్రతిపక్షాల పట్టు 2
- కుదరని ఏకాభిప్రాయం
- ఎన్డీయే కూటమి నుంచి ఓం బిర్లా.. ఇండియా తరపున సురేశ్ నామినేషన్ దాఖలు
- దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నికలు

# సింగరేణి రగడ




- బొగ్గు గనుల వేలంపై రాజకీయ దుమారం
- బీజేపీ, కాంగ్రెస్ లు ప్రైవేటీకరణకు కుట్ర చేస్తున్నాయని బీఆర్ఎస్ ఆరోపణ
- బీఆర్ఎస్ తప్పుడు నిర్ణయం వల్లే సింగరేణికి అన్యాయం జరిగిందని రెండు పార్టీల ఎదురు దాడి
- సమావేశాలు, సోషల్ మీడియాలో సవాళ్లు.. ప్రతిసవాళ్లు

**హైదరాబాద్, జూన్ 25, (ప్రజాస్వరం) :** తెలంగాణ రాజకీయం అంతా ఇప్పుడు బొగ్గు చుట్టూ తిరుగు తోంది. తెలంగాణలోని బొగ్గు గనులు సింగరేణికి కేటాయించకుండా కేంద్రం వేలం వేసింది. ఈ వేలం ప్రక్రియలో తెలంగాణ ప్రభుత్వం కూడా పాల్గొన్నది. అందుకే బీఆర్ఎస్ నేతలు విరుచుకుపడుతున్నారు. సింగరేణి ప్రైవేటీకరణకు కాంగ్రెస్, బీజేపీ కలిసి కుట్ర చేస్తున్నాయని కేటీఆర్ తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. తమ హయాంలో బొగ్గు బ్లాకుల వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించామని సింగరేణిని కూడా వేలంలో పాల్గొనడానికి అంగీకరించలేదని బీఆర్ఎస్ వాదిస్తోంది. అయితే ఈ విషయంపై కాంగ్రెస్ భిన్నంగా స్పందిస్తోంది. వేలంలో పాల్గొనకుండా సింగరేణికి నష్టం చేశారని కోల్ బ్లాకులు బీఆర్ఎస్ నేతల సన్నిహితులకు చెందడానికే ఇలా చేశారంటున్నారు. సింగరేణికి ప్రస్తుతం ఉన్న బొగ్గు గనులు మరో పదేళ్లలో అయిపోతాయని ఆ తర్వాత పరిస్థితేమిటని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. వేలంలో అయినా బొగ్గు గనులు దక్కించుకోవాలని.. తర్వాత కేంద్రంపై పోరాడి .. దొరికిన గనులు కేటాయింప చేసుకోవాలని కాంగ్రెస్ వాదిస్తోంది. బీఆర్ఎస్ వల్లే సింగరేణికి పెను ముప్పు ఏర్పడిందని అంటోంది.

సింగరేణి ప్రభుత్వ సంస్థ. తెలంగాణ ప్రభుత్వానికి 51 శాతం, కేంద్రానికి 49 శాతం వాటా లున్నాయి. అంటే వంద శాతం ప్రభుత్వ సంస్థ. బొగ్గు గనులు వీటికి కేటాయించడం అంటే ప్రభుత్వానికి కేటాయించడమే అనుకోవచ్చు. కానీ కేంద్రం.. ప్రైవేటు సంస్థలతో పాటు సింగరేణి కూడా పోటీ పడి బొగ్గు గనులు దక్కించుకోవాల్సిందేనని విధాన నిర్ణయం తీసుకుంది. దేశంలో ఉన్న బొగ్గు గనులన్నింటినీ వేలం వేస్తూ వస్తోంది. దేశంలోని సుమారు 500 బొగ్గు బ్లాకుల్లో ఇప్పటికే 300 బ్లాకుల వేలం పాట పూర్తయింది. ఈ విధానం వల్ల రాష్ట్రాలకు ఆదాయం పెరుగుతుందని కేంద్రం చెబుతోంది. తెలంగాణలో ఉన్న బొగ్గు గనులు గతంలో సింగరేణికే కేటాయించేవారు. కానీ కేంద్రం వేలం నిర్ణయం తీసుకున్న తర్వాత సింగరేణి కూడా వేలంలోనే గనులు దక్కించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. తాజాగా హైదరాబాద్ లో శ్రావణపల్లి బ్లాకు వేలం ప్రక్రియ జరిగింది. శ్రావణపల్లి బ్లాకులో 11.99 కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలున్నట్లు గతంలో సింగరేణి నిర్వహించిన భూగర్భ సర్వేలో తేలింది. సింగరేణి ఏరియాలో ఉన్న ఈ బొగ్గు బ్లాకును వేలం వేయకుండా, నేరుగా సింగరేణికే కేటాయించాలని గత బీఆర్ఎస్ ప్రభుత్వం డిమాండ్ చేసినా.. కేంద్ర ప్రభుత్వం తిరస్కరించింది. కేంద్రం ఇంతకుముందు పలు దఫాలుగా సింగరేణి ఏరియాలోని కల్యాణఖని, శ్రావణపల్లి, కోయగూడెం, సత్తుపల్లి బొగ్గుబ్లాకులకు వేలం నిర్వహించింది. అప్పుడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ సర్కారు ఆ వేలాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. వేలంలో పాల్గొనలేదు. ఫలితంగా ఆ బొగ్గు గనులు సింగరేణికి దక్కలేదు. వేలంలో ఇతరులకు దక్కాయి. ఇక ముందు కూడా వేలంలో పాల్గొనకపోతే సింగరేణి వట్టిపోతుందన్న ఆందోళనతో శ్రావణపల్లి బ్లాకును దక్కించుకునేందు కు వేలంలో పాల్గొన్నామని కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతోంది. అప్పటి బీఆర్ఎస్ సర్కార్ కుట్రతోనే వేలంలో పాల్గొనలేదని బీజేపీ, కాంగ్రెస్ ఆరోపిస్తున్నాయి. బీఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు కేంద్రం బొగ్గు గనుల వేలం వేసింది. 2022 అక్టోబర్ లో కోయగూడెం బ్లాక్ ను వేలం వేశారు. 2023లో ఆగస్టులో సత్తుపల్లి బ్లాక్ ను వేలం వేశారు. కోయగూడెం బ్లాక్ ను దక్కించుకున్నది అరో కోల్ ప్రైవేట్ లిమిటెడ్. ఇది అరబిందో సంస్థకు చెందినది. సత్తుపల్లి బ్లాక్ ను శ్రీ అవంతిక కాంట్రాక్టర్స్ ఇండియా లిమిటెడ్ దక్కించుకుంది. ఇది ప్రతిమ గ్రూపు కంపెనీ. ఈ రెండు కంపెనీలు కేసీఆర్ కుటుంబ సన్నిహితులవేనని బీజేపీ, కాంగ్రెస్ ఆరోపిస్తున్నాయి. అవి వేలంలో పాడుకోగా.. సింగరేణిని ఎందుకు వేలంలో పాల్గొనకుండా ఆపారని ప్రశ్నిస్తున్నారు. గోదావరి పరిసరాల్లో ఉన్న బొగ్గు గనుల వేలంలో పాల్గొనవద్దని అనధికారికంగా ఆదేశించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీంతో ఆ వేలంలో సింగరేణి పాల్గొనలేదు. ఆ ఛాన్స్ ను ప్రైవేట్ కంపెనీలు క్యాష్ చేసుకున్నాయి. కానీ ఇప్పుడా పరిస్థితి లేదు. సింగరేణి కూడా వేలంలో పాల్గొందని కాంగ్రెస్ నేతలంటున్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కు క్యాప్టివ్ మైన్స్ లేనందు వల్ల నష్టాల్లోకి వెళ్లిపోయింది. సింగేరణిని కూడా అలాగే చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి.

ఇప్పుడు ప్రభుత్వం సింగరేణికి బొగ్గు గనులు కేటాయించు చేసుకోవాల్సిన అవసరం ఉంది. లేకపోతే పదేళ్లలో సింగరేణి కనుమరుగు అవుతుంది. కొయ్యగూడెం, సత్తుపల్లిలోని 6 కోల్ బ్లాకులను సింగరేణికి కేటాయిస్తే అనువుగా ఉంటుందని ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం భావిస్తోంది. ఈ విషయమై కిషన్ రెడ్డి ప్రధాని మోదీని ఒప్పించాలని గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. అవసరమైతే ప్రధానితో మాట్లాడేందుకు తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రావడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కిషన్ రెడ్డి మాత్రం సింగరేణిని కాపాడుతామని అంటున్నారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ లో సింగరేణి లాభం పొందేలా ఉత్పత్తిని ప్రారంభిస్తామన్నారు. సింగరేణి వేలంలో పాల్గొనడం వల్ల.. ప్రైవేటీకరణకు ఒప్పుకున్న ట్లేనని రెండు జాతీయ పార్టీలు కలిసి సింగరేణికి నష్టం చేస్తున్నాయని వాదిస్తున్నారు. గతంలో ప్రైవేటు సంస్థ లు వేలంలో సింగరేణి పరిధిలోని బొగ్గు బ్లాకులు దక్కించుకున్నా వారు తట్ట బొగ్గు కూడా వెలికి తీయకుండా అడ్డుకున్నామని కేటీఆర్ చెబుతున్నారు. మూడు బ్లాకులు వేలం పాడుకున్న ఫార్మా కంపెనీ బొగ్గు బయటికి తీసే యంత్రాలు లేక, సాంకేతిక పద్ధ తులు రాక బొగ్గు తవ్వలేక పోయారన్న విమర్శలు ఉన్నాయి. బీఆర్ఎస్ వాదన ప్రకారం వేలంలో పాల్గొ నకపోతే సింగరేణికి గనులు ఉండవు.. కేంద్రం కేటాయించదు. అప్పుడు సింగరేణికే నష్టం. అందుకే బీఆర్ఎస్ వాదనలో అసలు పస లేదని రెండు జాతీయ పార్టీల నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు.

## రైల్‌రోకోలో నేను లేను

### నాపై అక్రమంగా కేసు పెట్టారు

### 2011 నాటి రైల్వే ట్రైబ్యునల్ కేసులో హైకోర్టు స్టే

**హైదరాబాద్, జూన్ 25, (ప్రజాస్వరం):** తెలంగాణ హైకోర్టు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఊరట లభించింది. 2011లో రైల్‌రోకో సందర్భంగా తనపై పెట్టిన కేసు అక్రమమైందని కేసీఆర్ పిటిషన్ వేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు ఆయనకు స్టే ఇచ్చింది. ప్రత్యేక రాష్ట్రం కోసం తెలంగాణలో రైల్, రోడ్డుపై టీఆర్ఎస్ ఉద్యమాలు చేసింది. 2011లో అప్పటి జేఏసీ పిలుపుమేరకు తెలంగాణ వాదులు రైల్‌రోకో చెప్పారు. ఇలా రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగించారని చాలా మందిపై కేసులు పెట్టారు. ఆ జాబితాలో కేసీఆర్ కూడా ఉన్నారు. ఆయనపై కూడా కేసు నమోదు అయింది. రైల్‌రోకోలో పాల్గొన్నట్టు తనపై పెట్టిన కేసు అక్రమమైనదని కేసీఆర్ తరపున లాయర్ వాదిస్తున్నారు. అసలు ఆ రైల్‌రోకోలో తాను పాల్గొనలేదని చెప్పుకొచ్చారు. అయినా రైల్వే ట్రైబ్యునల్‌లో వాదన నిలబడలేదు. రైల్వే ట్రైబ్యునల్‌లో నమోదైన కేసుపై కేసీఆర్ హైకోర్టుకు వెళ్లి స్టే తెచ్చుకోగలిగారు. ఆదేశాలు ఇచ్చే వరకు ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పేర్కొంది. అనంతరం కేసును జులైకి వాయిదా వేసింది.

## విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయండి

### కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారు

### హైకోర్టులో పిటీషన్ వేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్

తెలంగాణ విద్యుత్ కమిషన్‌పై హైకోర్టును ఆశ్రయించారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. గత ప్రభుత్వం హయాంలో విద్యుత్ కొనుగోళ్ల అవకతవకలపై కాంగ్రెస్ సర్కార్ నియమించిన విద్యుత్ కమిషన్‌ను రద్దు చేయాలని పిటిషన్‌లో పేర్కొన్నారు.నిబంధనల మేరకు విద్యుత్ కొనుగోలు జరిగిందని ప్రస్తావించారు. కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి ఏక పక్షంగా వ్యవహరస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో విద్యుత్ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి, ఎనర్జీ విభాగం అధికారులను ప్రతివాదులుగా పేర్కొన్నారాయన. ఎలక్ట్రిసిటీ రెగ్యులటరీ కమిషన్ ఆదేశాల మేరకు విద్యుత్ కోనుగోలు చేశామని, దీనిపై న్యాయస్థానం బుధవారం విచారణ చేపట్టే అవకాశముంది.బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ నిర్మాణాల్లో భారీ అక్రమాలు జరిగాయని పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చాయి. తెలంగాణలో అధికారంలోకి రాగానే కాంగ్రెస్ ప్రభుత్వం జస్టిస్ ఎల్. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో విద్యుత్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది. విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల నిర్మాణాలపై లోటుపాట్లను తేల్చాలని ఆదేశించింది.ఇందులోభాగంగా ఆయా నిర్ణయాలపై వివరణ ఇవ్వాలంటూ ఈ నెల 11న కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు జారీ చేసింది. జులై 30 వరకు సమయం కావాలని కోరారు కేసీఆర్. అందుకు కమిషన్ అంగీకరించలేదు. ఈ క్రమంలో జస్టిస్ ఎల్ నరసింహారెడ్డి కమిషన్‌కు 12 పేజీలతో కూడిన లేఖ రాశారు కేసీఆర్.హయాంలో 24 గంటల విద్యుత్ అందించాలని, విద్యుత్ సరఫరా విషయంలో గణనీయమైన మార్పుల్ని చూపించామన్నారు. విద్యుత్ కొనుగోళ్ల అంశంపై కమిషన్ చేసిన వ్యాఖ్యలు తననెంతో బాధించాయని ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమను అప్రతిష్టపాలు చేయాలన్న దురుద్దేశంతోనే కమిషన్ ఏర్పాటు చేసిందని, దీని బాధ్యతల నుంచి తప్పుకోవాలని కేసీఆర్ కోరారు.జూన్ 15 లోగా సమాధానమివ్వాలని భావించినప్పటికీ, దర్యాప్తు నిష్పక్షపాతంగా లేదని అర్థమైందన్నారు కేసీఆర్. విచారణ పూర్తికాకుండానే ప్రెస్ మీట్ పెట్టి.. తన పేరును ప్రస్తావించారని, తమకు వ్యతిరేకంగా నివేదిక ఇవ్వాలన్నదే కమిషన్ ఉద్దేశమైనపుడు హాజరైనా ప్రయోజనం ఉండదని అర్థమైందన్నారు. విచారణ తీరు సహజ న్యాయసూత్రాలకు భిన్నంగా ఉందన్నారు కేసీఆర్. ఈ క్రమంలో హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. మరి న్యాయస్థానం ఎలాంటి నిర్ణయం చెబుతుందో చూడాలి.

## నా భవిష్యత్తును కాలమే నిర్ణయిస్తుంది

- ఇన్నేళ్లూ ఎవరి మీద కొట్లాడానో వారినే నాతో చెప్పకుండా పార్టీలో చేర్చుకున్నారు
- నలభై ఏండ్ల సినియారిటీకి అధిష్టానం ఇచ్చే గౌరవ మిదేనా..?
- పార్టీ మారే ఆలోచన లేదు
- కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**హైదరాబాద్, జూన్ 25, (ప్రజాస్వరం):** తెలంగాణ కాంగ్రెస్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చేరిక అసంతృప్తి రాజేస్తోంది. జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ను పార్టీలో చేర్చుకోవడంపై కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇన్నేళ్లూ ఎవరి మీద కొట్లాడానో వారినే తనకు మాట కూడా చెప్పకుండా చేర్చుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుంది. ఇప్పుడు పార్టీలో జరుగుతున్న పరిణామాలు చూసి కాంగ్రెస్ కార్యకర్తలు మనస్తాపానికి గురై బాధ పడుతున్నారు. ఉదయం పత్రికల్లో చూసి ఎమ్మెల్యే చేరిన వార్త తెలుసుకోవాల్సిన దుస్థితి వచ్చింది. 40 ఏళ్ల నా సీనియారిటీకి అధిష్టానం ఇచ్చే గౌరవం ఇదేనా.? ఇంకా నాకు ఈ పార్టీ ఎందుకు? ఈ ఎమ్మెల్సీ పదవి ఎందుకు..?. శాసన సభలో సంఖ్యా బలం పెంచుకోవడం కోసం ఏకపక్షంగా ఇతర పార్టీ ఎమ్మెల్యేలను చేర్చుకుంటున్నాం అని చెప్తున్నారు.. కానీ ఆ చేరిక అనేది ఆ ప్రాంత కార్యకర్తల మనోభావాలు గౌరవించకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం సరికాదు.' అని జీవన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆయన సీఎం రేవంత్ రెడ్డిపై కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఆయనపై తిరుగుబావుటా ఎగురవేసి ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించినట్లు జీవన్ రెడ్డి సన్నిహిత వర్గాలు పేర్కొంటున్నాయి. అయితే, తనకు ప్రస్తుతానికి పార్టీ మారే ఆలోచన లేదని జీవన్ రెడ్డి స్పష్టం చేశారు.

ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలనుకుంటున్నానని.. అనంతరం పల్లెలన్నీ తిరుగుతూ ప్రజలతో మమేకమవుతానని అన్నారు. ఇన్నేళ్లు పార్టీ నిర్ణయాలన్నింటినీ గౌరవించానని.. అయితే ఈరోజు నాకు గౌరవం దక్కలేదని ఆయన తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యకర్తలతో సంప్రదించి వారి అభిప్రాయం మేరకు నిర్ణయం తీసుకుంటానని చెప్పారు. అటు, తనను బీజేపీ నుంచి ఎవరూ సంప్రదించలేదని చెప్పారుకాగా, ఇటీవల కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్ కుమార్ చేరారు. సీఎం రేవంత్ రెడ్డి వీరికి స్వయంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

అయితే, సంజయ్ కుమార్ చేరికపై సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. తనను కనీసం సంప్రదించకుండా.. ఎలాంటి సమాచారం లేకుండానే అలా చేర్చుకోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. జగిత్యాల నుంచి కాంగ్రెస్ లో అత్యంత సీనియర్ నేత జీవన్ రెడ్డి. 1983 నుంచి రాజకీయాల్లో ఉన్న ఆయన.. మొదట టీడీపీ నుంచి గెలిచి తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. అప్పటి నుంచి జగిత్యాల నుంచి ఆయన బరిలో నిలవగా.. కాంగ్రెస్ తరపున ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలిచారు.

తెలంగాణ ఉద్యమం ఉద్ధృతమైన తర్వాత వరుసగా మూడుసార్లు ఓటమి పాల య్యారు. గత రెండుసార్లు ఆయనపై డాక్టర్ సంజయ్ కుమార్ గెలిచి.. ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరారు. ఇదే జీవన్ రెడ్డి అసంతృప్తికి కారణమైంది.సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరితే తన రాజకీయ భవిష్యత్ ప్రశ్నార్థకంగా మారుతుందని జీవన్ రెడ్డి భావిస్తున్నారు. 40 ఏళ్లు రాజకీయాల్లో ఉన్నానని.. ఇప్పుడు ఇలా జరిగితే తన గౌరవం దెబ్బతింటుందని ఆయన అనుకుంటున్నట్లు తెలుస్తోంది.

### జీవన్ రెడ్డితో భట్టి భేటీ

ఎమ్మెల్సీ జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు మంగళవారం చర్చించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సీనియర్ నాయకులు. మా అందరికీ మార్గదర్శకులు. ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అనుభవాన్ని ప్రభుత్వ నడపడం కోసం తప్పనిసరిగా వినియోగించుకుంటాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ జెండాను భుజాన మోస్తూ పార్టీ భావజాలాన్ని చట్టసభల్లో వినిపించిన సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి. ఈ ప్రభుత్వం నడవడం కోసం వారి ఆలోచనలను తప్పనిసరిగా పరిగణలోకి తీసుకుంటాం. ఆయన సీనియార్టీకి ఎలాంటి భంగం కలిగించకుండా పార్టీ సముచిత ప్రాధాన్యమిస్తూ గౌరవిస్తుందని అన్నారు. సీనియర్ నాయకులను ఎట్టి పరిస్థితుల్లో పార్టీ వదులుకోవడానికి సిద్ధంగా లేదు. పార్టీలో ఉన్న సీనియర్ నాయకులు మనస్తాపం పడితే మేమందరం బాధపడతామని అన్నారు.

## నిధులు విడుదల చేయండి

### కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీలు

**న్యూఢిల్లీ జూన్ 25:** కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జె.పి.నడ్డాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్ హెచ్ఎం) 2023–24 మూడు, నాలుగు త్రైమాసికాల నిధులు రూ.323.73 కోట్లు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్ఎం లో 2024–25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ.231.40 కోట్లు మంజూరు చేయాలని కోరారు. ఎన్ హెచ్ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావాల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం కలగకుండా, సిబ్బందికి ఇబ్బందులు పడకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతో పాటు కేంద్రం నుంచి రావాల్సిన వాటా మొత్తాన్ని 2023, అక్టోబరు నుంచి తామే విడుదల చేస్తున్నామని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఎన్ హెచ్ ఎం కింద తెలంగాణకు రావల్సిన పెండింగ్ నిధులు సత్వరమే విడుదల చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేసారు.

#### రక్షణ శాఖ భూములను బదలాయించండి

హైదరాబాద్ లో రహదారుల విస్తరణ ఇతర అవసరాలకు రక్షణ శాఖ భూములు 2,500 ఎకరాలను తెలంగాణ ప్రభుత్వానికి బదలాయించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో భాగంగా రక్షణ శాఖ మంత్రిని కలిసి వివరాలను అందజేశారు. రావిరాల గ్రామంలో తెలంగాణ ప్రభు త్వానికి చెందిన 2,462 ఎకరాల భూములను ఇమారత్ పరిశోధన కేంద్రం ఆర్సీఐ, ఉపయోగించుకుంటున్న విష యాన్ని సీఎం రక్షణ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అలాగే, వరంగల్ నగరానికి గతంలోనే సైనిక్ స్కూల్ మంజూరు చేసినా గత రాష్ట్ర ప్రభుత్వం నిర్మాణపరంగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని, ప్రస్తుతం వరంగల్ సైనిక్ స్కూల్ అనుమతుల గడువు ముగిసిన కారణంగా వాటిని పునరుద్ధరించాలని లేదా కొత్తగా మంజూరు చేయాలని కోరారు. రేవంత్ రెడ్డి వెంట లోక్ సభ ఎంపీలు మల్లు రవి, రామసహాయం రఘురాంరెడ్డి, బలరాం నాయక్, సురేష్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి, కడియం కావ్య, గడ్డం వంశీ, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, సీఎం ప్రత్యేక కార్యదర్శి బి అజిత్ రెడ్డి ఉన్నారు.



కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

## కేంద్రమంత్రి శివరాజ్‌తో మంత్రి సీతక్క భేటీ

### గిరిజన ప్రాంతాల్లో రోడ్లు వేయించాలని వినతి



కేంద్ర మంత్రి శివరాజ్ చౌహాన్‌కు పుష్పగుచ్ఛం ఇస్తున్న మంత్రి సీతక్క

**న్యూఢిల్లీ జూన్ 25:** కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో పెండింగ్ పనులను వెంటనే క్లియర్ చేయాలని, వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ్ సడక్ యోజన కింద రోడ్డు నిర్మించాలని కోరానన్నారు. రోడ్డు మార్గం లేని 164కు పైగా ఆదివాసీ గిరిజన గూడాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలని, అన్ని మారుమూల ఆవాసాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలని విన్నవించినట్టు తెలిపారు. ఆదివాసి ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం అటవీ శాఖ అనుమతులు ఇచ్చేలా చొరవ చూపాలని, ఆదివాసి ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల రోడ్డు నిర్మాణం కోసం తక్షణ నిధులు మంజూరు చేయాలని కోరాగా కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని సీతక్క తెలిపారు.

## నేను ఎలాంటి అవినీతికి పాల్పడలేదు

### ఫ్లై యాష్‌తో తనకు సంబంధం లేదని పొన్నం ప్రమాణం చేయాలి

### హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

### ఇంట్లో తడిబట్టలతో ఆంజనేయ స్వామి ఫొటోపై ప్రమాణం

**హుజూరాబాద్, జూన్ 25 (ప్రజాస్వరం):** తాను ఎలాంటి అవినీతికి పాల్పడలేదని హుజూరాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. ఈరోజు చెల్పూరు ఆంజనేయస్వామి ఆలయంలో ప్రమాణం చేయాలని సవాళ్లు విసురు కోగా.... లాండ్ అండ్ ఆర్డర్ సమస్య కారణంగా పోలీసులు కౌశిక్ రెడ్డిని గృహ నిర్బం ధం చేశారు. దీంతో తన ఇంట్లోనే తడిబట్టలతో ఆంజనేయ స్వామి ఫొటోపై ప్రమాణం చేశారు. నేను ఎలాంటి అవినీతి చేయలేదని ప్రమాణం చేస్తున్నా.. పొన్నం ప్రభా కర్‌కి ఫ్లై యాష్ తో సంబంధం లేదని ప్రమాణం చేయాలి.. దాంతో పాటు లోడ్ లారీ లను ఎందుకు ఆపడం లేదో.. ఆ లోడ్ లారీల నుంచి వాటా రావడం లేదని పొన్నం ప్రభాకర్ ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. అలా ప్రమాణం చేస్తే తాను బహిరంగ క్షమాపణ చెబుతా అంటూ మీడియా సాక్షిగా వెల్లడించారు.



ఇంట్లో ఆంజనేయస్వామి ఫొటో ఎదుట ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

## నేడు స్పీకర్ ఎన్నిక

- ఎన్డీయే కూటమి నుంచి ఓం బిర్లా.. ఇండియా తరపున సురేశ్ నామినేషన్ దాఖలు
- దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నికలు

**న్యూఢిల్లీ, జూన్ 25 :** 18వ లోక్ సభ తొలి సమావేశాలు ప్రారంభమయ్యాయి. జూలై 3 వరకు జరిగే ఈ సెషన్‌లో రెండో రోజు మంగళవారం కొత్త ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. సమావేశాల తొలి రోజే 262 మంది ఎంపీలు ప్రమాణ స్వీకారం చేశారు. మధ్యాహ్నం 3 నుంచి 4 గంటల మధ్య రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, డింపుల్ యాదవ్ సహా 270 మంది ఎంపీలు లోక్ సభ సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇదే సమయంలో లోక్‌సభ స్పీకర్ ఎన్నిక పదవికి ఓం బిర్లా పేరును ఎన్డీయే కూటమి ఖరారు చేసింది. కాసేపటి తర్వాత పార్లమెంటు హౌస్ లోని ప్రధాని మోదీతో అమిత్ షా, జేపీ నడ్డా, ఓం బిర్లా సమావేశమయ్యారు. ఎన్డీయే నేతలతో కలిసి స్పీకర్ పదవి కోసం ఓం బిర్లా నామినేషన్ దాఖలు చేశారు. మరోవైపు విపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవిని బీజేపీ ఇవ్వవచ్చని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఎన్డీయే స్పీకర్ అభ్యర్థి నామినేషన్ కోసం నేతలంతా తరలివచ్చారు. నేతలంతా కలిసి నామినేషన్ పత్రాలు, ప్రతిపాదనలు దాఖలు చేయనున్నారు. స్పీకర్, డిప్యూటీ స్పీకర్ పేర్లపై ఏకాభిప్రాయానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రముఖ ప్రతిపక్ష నేతలతో మాట్లాడినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, అఖిలేష్ యాదవ్, మమతా బెనర్జీలతో ఆయన మాట్లాడారు.

#### బరిలో ఇండియా కూటమి అభ్యర్థి

లోక్‌సభ స్పీకర్ పదవిపై ఏకాభిప్రాయం కుదరకపోవడంతో విపక్షాలు తమ అభ్యర్థిని ప్రకటించాయి. ప్రతిపక్షాల స్పీకర్ అభ్యర్థిగా కె.సురేష్ బరిలోకి దిగుతున్నారు. ఈమేరకు ఆయన నామినేషన్ దాఖలు చేశారు. స్పీకర్ ఎన్నిక జూన్ 26న బుధవారం జరగనుంది. స్పీకర్ పదవికి ఎన్నికలు జరగడం దేశ చరిత్రలో ఇదే తొలిసారి. ఇప్పటి వరకు అధికార, విపక్షాల ఏకాభిప్రాయంతోనే స్పీకర్ ను ఎన్నుకునేవారు. అయితే ఈసారి ఈ సంప్రదాయానికి బ్రేక్ పడే అవకాశం కనిపిస్తోంది. అంతకుముందు, రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో ఫోన్ లో మాట్లాడి స్పీకర్ పదవికి మద్దతు కోరారు. స్పీకర్ పదవికి విపక్షాలు మద్దతి ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నాయని, అయితే ప్రతిపక్షాలకు డిప్యూటీ స్పీకర్ పదవి దక్కాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. అయితే దీనిపై రాజ్‌నాథ్ సింగ్ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. ఈ నేపథ్యంలోనే ఇండియా కూటమి తరుపున కె. సురేష్ ను బరిలోకి దింపుతున్నట్లు కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కె సురేష్ 8 సార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. 1989, 1991, 1996, 1999, 2009, 2014, 2019, 2024లో ఎంపీగా ఎన్నికయ్యారు. సురేష్ కేరళలోని మావెలిక్కర నుంచి కాంగ్రెస్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. కేంద్ర మంత్రిగా కూడా పనిచేశారు. అత్యంత అనుభవం ఉన్న ఎంపీ అయినప్పటికీ ప్రొటెం స్పీకర్ గా ఎన్నిక కాకపోవడంపై ప్రతిపక్షాలు నిరసన వ్యక్తం చేశాయి. 1989లో తొలిసారి ఎంపీగా ఎన్నికయ్యారు. 2009లో కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారు. కె సురేష్ అక్టోబర్ 2012 నుండి 2014 వరకు మన్మోహన్ సింగ్ ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పని చేశారు.

#### సంప్రదాయాలకు విరుద్ధం

ఢిల్లీలో పార్లమెంట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. లోక్ సభకు ఎన్నికైన ఎంపీలతో ప్రోటెం స్పీకర్ ప్రమాణ స్వీకారం చేయిస్తున్నారు. అయితే స్పీకర్ ఎంపిక విషయంలో ఎన్డీయే, ఇండియా కూటమి మధ్య పోటీ నెలకొంది. రెండోసారి ఓం బిర్లాను స్పీకర్ గా ఎంపిక చేసింది ఎన్డీయే కూటమి. అందుకు సంబంధించి ఆయన నామినేషన్ కూడా దాఖలు చేశారు. అదే క్రమంలో ఇండియా కూటమి తరపున సురేష్ చేత నామినేషన్ దాఖలు చేయించారు. దీనిపై కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి స్పందించారు. ఈరోజు తాము స్పీకర్ పదవికి సంబంధించి ప్రతిపాదనను అధికారులకు అందజేశామని, తమ వద్ద స్పీకర్ ను ఎన్నుకునేందుకు తగిన సంఖ్యాబలం ఉందన్నారు. అయినప్పటికీ ఇండియా కూటమి స్పీకర్ పదవికి నామినేషన్ వేయడం పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం అని తెలిపారు. స్పీకర్ ఎంపిక విషయంలో తమ పార్టీ నుంచి మంత్రులు రాజ్ నాథ్ సింగ్, అమిత్ షాలు ఇండియా కూటమి నేతలతో మాట్లాడారని చెప్పారు. ఇదే క్రమంలో స్పీకర్ పదవికి మద్దతు ఇవ్వాలంటే డిప్యూటీ స్పీకర్ పదవి తమకు కేటాయించాలని వారు కోరినట్లు చెప్పారు. అయితే డిప్యూటీ స్పీకర్ అంశాన్ని ఇండియా కూటమి నేతలు లేవనెత్తినట్లు తెలుస్తోంది. ఆ పదవిని నిర్ణయించినప్పుడు తిరిగి చర్చలు జరుపుతామని కేంద్రమంత్రి రాజ్ నాథ్ సింగ్ ఇండియా కూటమి నేతలతో చెప్పినట్లు ప్రహ్లాద్ జోషి వివరించారు. ఏది ఏమైనా పార్లమెంట్ లో స్పీకర్ ఎన్నికకు కావల్సిన సంఖ్యాబలం తమవద్ద ఉందని ఇండియా కూటమి నేతలు తమ నిర్ణయంపై పునరాలోచన చేయాలని, లోక్ సభ స్పీకర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకునేందుకు మద్దతు ఇవ్వాలని తాను ప్రతిపక్ష నేతలను కోరుతున్నానన్నారు.

# ఎమెర్జెన్సీకి 50 ఏళ్లు...

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాస్వరం) :

8వ లోక్‌సభ సమావేశాలు వాడిగావేడిగా మొదలయ్యాయి. సభ కొత్తదయినా, వేడి మాత్రం రీ ఫ్రెష్ అయింది. విపక్షాలు ధర్నా మొదలుపెట్టడానికి ముందే, ప్రధాని మోదీ బౌన్సర్ వేశారు. దేశంలో ఎమర్జెన్సీ విధించి రేపటికి 50 ఏళ్లని సందర్భంగా, ఈ అంశాన్ని ప్రస్తావించి విపక్షంపై నిప్పులు చెరిగారు. రాజ్యాంగాన్ని ముక్కలు చేసి, దేశాన్ని ఒక జైలుగా మార్చిన ఎమర్జెన్సీ అనే మచ్చ ఏర్పడి రేపటికి 50 ఏళ్లు అవుతుందని ప్రధాని మోదీ అన్నారు. 50 ఏళ్లనాటి తప్పును పునరావృతం చేసే సాహసం మున్ముందు ఎవరూ చేయకుండా దేశ ప్రజలు సంకల్పం తీసుకుంటారని ప్రధాని మోదీ చెప్పారు. ప్రజలను నినాదాలు అవసరం లేదనీ, విధానాలు కావాలని, అందుకే విపక్షం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ప్రధాని మోదీ సూచించారు. మూడో దఫాలో మూడు రెట్లు అధికంగా పనిచేస్తామని.. జనహితం కోసం సభ్యులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. సామాన్య ప్రజల ఆకాంక్షలకు తగినట్లు పనిచేయాలని ప్రధాని మోదీ కోరారు.. కాగా.. ప్రధాని మోదీ వ్యాఖ్యలపై విపక్షం నిరసన వ్యక్తంచేసింది.. రాజ్యాంగం ప్రతులను చేతపట్టుకుని.. కేంద్రం తీరుపై ఇండియా కూటమి నిరసన తెలిపింది. పార్లమెంటులోకి వెళ్లేముందు విపక్షాలు కలిసికట్టుగానూ, విడివిడిగానూ ధర్నాచేశాయి. రాజ్యాంగాన్ని మోదీ సర్కారు కాలరాస్తోందని విమర్శించాయి. రాజ్యాంగం ప్రతులను చేతబూని, ఇండియా కూటమి ఎంపీలు నిరసన ప్రదర్శన చేపట్టారు.రాజ్యాంగంపై ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా దాడులు చేస్తున్నారని కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ విమర్శించారు. ఈ దాడులు ఆమోదయోగ్యం కావన్నారు. దేశ రాజ్యాంగాన్ని ఏ శక్తి కూడా టచ్ చేయలేదని అన్నారు. ఎమర్జెన్సీ గురించి మోదీ ఇంకెన్నిసార్లు మాట్లాడతారంటూ కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ మల్లికార్జున ఖర్గే నిలదీశారు. మోదీ అప్రకటిత ఎమర్జెన్సీ విధించారని ఆయన మండిపడ్డారు. రాజ్యాంగాన్ని పరిరక్షించాలన్న తమ ప్రయత్నానికి ప్రజలు మద్దతు పలికారన్నారు ఖర్గే.పార్లమెంట్‌లో లోక్‌సభ సభ్యుల ప్రమాణం స్వీకారం కొనసాగుతోంది. ప్రధాని మోదీతో ప్రమాణస్వీకారాలు ప్రారంభమయ్యాయి. ఆ తర్వాత కేంద్ర మంత్రుల ప్రమాణాలు కొనసాగాయి.. తెలుగు రాష్ట్రాలకు చెందిన కేంద్ర మంత్రులు తెలుగులో ప్రమాణం చేశారు. కేంద్ర మంత్రు కిషన్ రెడ్డి, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, బండి సంజయ్, భూపతిరాజు శ్రీనివాస వర్మ ఎంపీలుగా ప్రమాణం చేశారు. తొలిరోజున 280 మంది ఎంపీలు ప్రమాణం చేస్తారు. ఇవాళ లోక్‌సభలో ఏపీ ఎంపీలు ప్రమాణం చేయనుండగా.. రేపు తెలంగాణ ఎంపీలు ప్రమాణం చేస్తారు.

## పాతబస్తీలో 10.30 వివాదం..

హైదరాబాద్, జూన్ 25 (ప్రజాస్వరం) :

హైదరాబాద్ పోలీసులు తీసుకున్న ఓ నిర్ణయం వివాదానికి దారితీసింది. ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కోపం తెప్పించింది. నో ఫ్రెండ్లీ పోలీసింగ్.. ఓన్లీ లాఠీఛార్జ్ అంటూ పోలీసులు చేసిన అనౌన్స్‌మెంట్‌పై రచ్చ రాజుకుంది. రాత్రి వేళల్లో జరుగుతున్న నేరాల అదుపు కోసం పోలీసులు తీసుకున్న నిర్ణయం వివాదాస్పదంగా మారింది. పాతబస్తీలో పోలీసులు చేస్తోన్న ఈ అనౌన్స్‌మెంట్‌పై ఒక రేంజ్‌లో మండిపడ్డారు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ.ఖాకీల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. ఇదే అనౌన్స్‌మెంట్‌ను జూబ్లీహిల్స్, బంజారాహిల్స్‌లో చేయగలరా అంటూ ప్రశ్నించారు. అందరికీ ఒకే రూల్ వర్తిస్తుందనే సంగతి పోలీసులు గుర్తుంచుకోవాలంటూ ఘాటుగా రియాక్ట్ అయ్యారు. అసలిది మెట్రో సిటీనా.. లేక పల్లెటూరా అన్నట్టుగా ప్రశ్నల వర్షం కురిపించారు. మెట్రో నగరాల్లో రాత్రిపూట కూడా షాపులు తెరిచే ఉంటాయి. హైదరాబాద్‌లో మాత్రం ఎందుకు తెరిచి ఉంచకూడదో చెప్పాలంటూ సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా నిలదీశారు అసదుద్దీన్.అయితే, అసదుద్దీన్ ఒవైసీపై పోస్ట్‌పై స్పందించారు హైదరాబాద్ నగర పోలీస్ విభాగం. పాతబస్తీలో రాత్రి 11 గంటలకే షాపులు మూసివేయిస్తున్నారన్న వార్తలను ఖండించింది. అసదుద్దీన్‌కు కౌంటర్ ఇస్తూనే.. ప్రస్తుతమున్న నిబంధనలనే అమలు చేస్తున్నామంటూ వివరణ ఇచ్చారు పోలీస్ ఉన్నతాధికారులు. తామేమీ కొత్త రూల్స్ ఏమీ తీసుకురాలేదని సౌత్‌జోన్ డీసీపీ స్నేహ మెహ్రా చెప్పారు. ఎప్పుడు వ్యాపార సముదాయాలు ఓపెన్ చేయాలో, మూసివేయాలో పబ్లిక్ డొమైన్‌లో పెట్టామని తెలిపారు. అనేక సార్లు యాజమాన్యాలను హెచ్చరించాం, పోలీసులకు సహకరించకపోతే సహకరించే విధంగా చర్యలు తీసుకుంటామంటూ హెచ్చరికలు జారీ చేశారు డీసీపీ స్నేహ మెహ్రా.అయితే పోలీస్ శాఖ వార్నింగ్ పేరుతో సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వార్తలపై హైదరాబాద్ పోలీసులు స్పందించారు. నగరంలో దుకాణాలన్ని రాత్రి పదిన్నర లేదా 11 గంటలకే మూసేయాలంటూ వస్తున్న వార్తలను పోలీసులు ఖండించారు. ఆ వార్తలు పూర్తిగా అబద్ధమంటూ.. హైదరాబాద్ పోలీసులు తమ అధికారిక ట్విట్టర్ ఖాతాలో పోస్ట్ చేశారు. దుకాణాలు, సంస్థలు తెరిచే, మూసేసే సమయాలు ప్రస్తుతం అమల్లో ఉన్న నిబంధనల ప్రకారమే కొనసాగుతాయని.. ఇది అందరూ గమనించాలని హైదరాబాద్ పోలీసులు తెలిపారు.

## ప్రమాదాల నివారణకు కవచ్ సంస్థ

ముంబై, జూన్ 25 (ప్రజాస్వరం) :

రైలు ప్రమాదాలతో నష్ట నివారణకు కేంద్ర ప్రభుత్వం చర్యలకు ఉపక్రమించింది. ముఖ్యంగా జూన్ 17న పశ్చిమ బెంగాల్ రైలు ప్రమాదం తర్వాత, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే అధికారులను నిర్మాణాత్మక మిషన్ మోడ్‌లో భాగంగా కవచ్ సిస్టమ్ అమలును వేగవంతం చేయాలని ఆదేశించినట్లు పలు జాతీయ వార్త పత్రికలు ప్రకటించాయి. వచ్చే ఐదేళ్లలో 44,000 కిలోమీటర్ల ట్రాక్‌లో కవచ్ సేఫ్టీ సిస్టమ్‌ను అమలు చేయాలని భారతీయ రైల్వే యోచిస్తోందని రైల్వే మంత్రిత్వ శాఖ ఇటీవల క్యాబినెట్ సెక్రటరీకి సైతం తెలియజేసింది. కవచ్ అనేది ఆటోమేటెడ్ రైలు రక్షణ వ్యవస్థ, ఇది ట్రాక్‌పై ప్రమాదాలను నివారించడానికి రూపొందించిన భద్రత వ్యవస్థ. కవచ్ 4.0పై జరిగిన సమీక్షా సమావేశంలో, వైష్ణవ్ అన్ని లోకోమోటివ్‌లను ఈ సిస్టమ్‌తో సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం, ముగ్గురు తయారీదారులు కవాచ్ వ్యవస్థను ఉత్పత్తి చేస్తున్నారు.రైల్వే మంత్రిత్వ శాఖ ఢిల్లీ-ముంబై, ఢిల్లీ-హౌరా మార్గాల్లో కవచ్ ఇన్‌స్టాలేషన్‌పై కసరత్తు చేస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి అదనంగా మరో 6 వేల కి.మీ.లకు టెండర్లు జారీ చేసే అవకాశం ఉందని నివేదిక పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా చాలా ప్రధాన రైల్వే నెట్‌వర్క్‌లు 1980లలో కవచ్ మాదిరిగానే ఆటోమేటిక్ రైలు రక్షణ వ్యవస్థ(ఏటీపీ)లకు మారాయి. భారతీయ రైల్వేలు కూడా 2016లో ట్రైన్ కొలిజన్ అవాయిడెన్స్ సిస్టమ్ (టీఏసీఎస్) మొదటి వెర్షన్ ఆమోదంతో ఇదే విధానాన్ని అవలంబించాయి. విజయవంతమైన ట్రయల్స్, 2019లో ఎస్ఐఎల్-4 భద్రతా ధ్రువీకరణను సాధించిన తర్వాత, ఈ వ్యవస్థను 2020లో అధికారికంగా జాతీయ ఏటీపీ వ్యవస్థగా స్వీకరించారు.మూడు భారతీయ కంపెనీల భాగస్వామ్యంతో రీసెర్చ్ డిజైన్, స్టాండర్డ్స్ ఆర్గనైజేషన్ (ఆర్డీఎస్ఓ) రూపొందించిన ఆటోమేటిక్ ట్రైన్ ప్రొటెక్షన్ (ఏటీపీ) వ్యవస్థ కవచ్. ఇది రైల్వే భద్రతను మెరుగుపరచడానికి ఏర్పాటు చేసిన వ్యవస్థ. ఇది రైలు వేగాన్ని పర్యవేక్షిస్తుంది. ప్రమాద సంకేతాలను గుర్తించడంలో రైలు ఆపరేటర్లకు సహాయం చేస్తుంది. సవాలుతో కూడిన వాతావరణ పరిస్థితుల్లో కూడా సురక్షితమైన కార్యకలాపాలను నిర్ధారిస్తుంది. ఇది భద్రతా సమగ్రత స్థాయి-4 (ఎస్ఐఎల్-4) ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించబడిన అధునాతన ఎలక్ట్రానిక్ సిస్టమ్.డ్రైవర్ వెంటనే స్పందించకుంటే రైళ్లకు ఆటోమేటిక్‌గా బ్రేక్‌లు వేయడం ద్వారా కవచ్ పనిచేస్తుంది. ఇది ట్రాక్ స్థానాలు, రైలు దిశలను గుర్తించడానికి ట్రాక్‌ల వెంట, స్టేషన్ యార్డులలో ఉంచిన ఆర్ఎఫ్ఐడీ (రేడియో ఫ్రీక్వెన్సీ ఐడెంటిఫికేషన్) ట్యాగ్‌లను ఉపయోగిస్తుంది. యాక్టివేట్ అయినప్పుడు, సమీపంలోని రైళ్ల సురక్షిత ప్రయాణాన్ని నిర్ధారించడానికి 5-కిమీ వ్యాసార్థంలో రైళ్లు ఆగుతాయి. ఆన్ బోర్డ్ డిస్‌ప్లే ఆఫ్ సిగ్నల్ యాస్పెక్ట్ (ఓడీడీఎస్ఏ) రైలు ఆపరేటర్‌లను ప్రతికూల దృశ్యమాన పరిస్థితులలో సిగ్నల్‌లను పర్యవేక్షించడానికి వీలు కల్పిస్తుంది, తద్వారా మాన్యువల్ దృశ్య తనిఖీలపై ఆధారపడటం తగ్గుతుంది. 2022లో దీనిని విజయవంతంగా పరీక్షించారు. కవచ్ వ్యవస్థ ద్వారా ఒక లోకోమోటివ్‌ను ముందు నుంచి కేవలం 380 మీటర్ల దూరంలో ఆటోమేటిక్‌గా ఆపడం ద్వారా వెనుకవైపు ఢీకొనడాన్ని నిరోధించే సామర్థ్యాన్ని ప్రదర్శించింది.

## నీట్ లెక్క తేలినట్టేనా

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాస్వరం) :

నీట్-యూజీ పరీక్షలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపై దర్యాప్తు చేపట్టిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) దర్యాప్తు కోసం తన బృందాలను పలు రాష్ట్రాలకు పంపింది. కాగా నీట్ పేపర్ లీకేజీ కేసులో బీహార్ పోలీసుల ఆర్థిక నేరాల విభాగం ఐదుగురిని అరెస్టు చేసింది. రాష్ట్రంలో ఇప్పటివరకు మొత్తం 18 మందిని అరెస్టు చేశారు.పలు పోటీ పరీక్షలను రద్దు చేయడం, వాయిదా వేయడంపై విమర్శలు ఎదుర్కొంటున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) అవకతవకలను గుర్తించిన తర్వాత బీహార్లోని పరీక్షా కేంద్రాల నుంచి 17 మంది విద్యార్థులను డీబార్ (తొలగింపు) చేసింది. ఈ వివాదం చెలరేగినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం 110 మంది విద్యార్థులు ఇలాంటి చర్యలను ఎదుర్కొన్నారు.

**నీట్ వ్యవహారంలో కీలక పరిణామాలు ఇవే..**

గ్రేస్ మార్కుల వివాదం కారణంగా నీట్ పరీక్షను తిరిగి రాయాలని సుప్రీం కోర్టు ఆదేశించగా 1,563 మంది విద్యార్థులకు గాను 813 మంది మాత్రమే పరీక్షకు హాజరయ్యారు. ఈ నెల 5న పరీక్ష ప్రారంభం ఆలస్యం కావడంతో ఆరు కేంద్రాల్లో దీనికి పరిహారంగా ఆయా అభ్యర్థులకు ఎన్టీఏ గ్రేస్ మార్కులు ఇచ్చింది. హర్యానాలోని ఒకే కేంద్రానికి చెందిన ఆరుగురు అభ్యర్థులు 720 మార్కులు సాధించడానికి దోహదపడిందని ఆరోపణలు వచ్చాయి. దేశవ్యాప్తంగా నీట్-యూజీ పరీక్షలో 67 మంది విద్యార్థులు పూర్తి మార్కులు సాధించారు. నీట్-యూజీ కేసులో సెక్షన్ 20-బి (నేరపూరిత కుట్ర), 420 (చీటింగ్) కింద సీబీఐ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. తమ పోలీసులు నమోదు చేసిన నీట్-యూజీ పేపర్ లీకేజీ కేసులను సీబీఐకి బదిలీ చేస్తూ బీహార్, గుజరాత్ ప్రభుత్వాలు ఆదివారం నోటిఫికేషన్లు జారీ చేశాయి. జార?ండ్ లోని దియోఘర్ లో ఐదుగురిని పాట్నా పోలీసులు ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. నిందితులంతా నలంద వాసులుగా గుర్తించారు. బల్దేవ్ కుమార్, ముఖేష్ కుమార్, పంకు కుమార్, రాజీవ్ కుమార్, పరమ్జిత్ సింగ్‌లుగా వీరిని గుర్తించారు. సంజీవ్ కుమార్ అలియాస్ లుతాన్ ముఖియా ముఠాకు చెందిన బల్దేవ్ కుమార్ నీట్-యూజీ పరీక్ష సమాధాన పత్రాన్ని పరీక్షకు ఒక రోజు ముందు తన మొబైల్ ఫోన్లో పీడీఎఫ్ ఫార్మాట్లో అందుకున్నాడు. పలుమార్లు ఇంటర్ స్టేట్ పేపర్ లీకేజీలకు పాల్పడిన ముఖియా ముఠా సభ్యులే ఈ ప్రశ్నాపత్రం లీక్‌కు మూలమని పోలీసులు పేర్కొన్నారు. పాట్నాలోని రామ్ కృష్ణ నగర్‌లోని ఓ సేఫ్ హౌస్ లో మే 4న గుమిగూడిన విద్యార్థులకు బల్ దేవ్, అతని సహచరులు సమాధాన పత్రాన్ని ముద్రించారు. నీట్-యూజీ ప్రశ్నపత్రాన్ని జార?ండ్లోని హజారీబాగ్‌లో గల ఓ ప్రైవేటు పాఠశాల నుంచి ముఖియా ముఠా పొందింది. పాట్నా సేఫ్ హౌస్ లో పాక్షికంగా కాలిపోయిన ప్రశ్నాపత్రాన్ని దర్యాప్తుబృందం కనుగొన్నది. లీకేజీ మూలాన్ని ధ్రువీకరిస్తూ నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) ఇచ్చిన రిఫరెన్స్ ప్రశ్నపత్రంతో వారు సరిపోల్చారు. నీట్ పరీక్షలో అన్యాయమైన పద్ధతులను అవలంబించినందుకు బీహార్ లో 63 మంది విద్యార్థులను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిషేధించింది. శనివారం గుజరాత్ లోని గోధ్రాకు చెందిన 30 మంది విద్యార్థులను బహిష్కరించింది. తాజాగా మరో 17 మందిని డీబార్ చేయడంతో మొత్తం కేసుల సంఖ్య 110కి చేరింది. తమకు అందిన సమాచారం మేరకు బిహార్లోని కేంద్రాల నుంచి హాజరైన 17 మంది అభ్యర్థులను డీబార్ చేశారు. దీంతో ఈ ఏడాది పరీక్ష నుంచి బహిష్కరణకు గురైన అభ్యర్థుల సంఖ్య 110కి చేరిందని ఎన్టీఏ అధికారి ఒకరు తెలిపారు. అభ్యర్థులు, సంస్థల భాగస్వామ్యం, దళారులు కుట్ర, మోసం, నమ్మక ద్రోహం, సాక్ష్యాలను నాశనం చేయడం సహా మొత్తం అవకతవకలపై సమగ్ర దర్యాప్తు జరపాలని విద్యా మంత్రిత్వ శాఖ సిబిఐని కోరింది. ప్రభుత్వోద్యోగుల పాత్రపైనా ఆరా తీయనున్నారు. పరీక్షల సంస్కరణలను సూచించడానికి, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరును సమీక్షించడానికి కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ సమావేశం కానుంది. దీనికి ఇస్రో మాజీ చీఫ్ కె.రాధాకృష్ణన్ నేతృత్వం వహిస్తున్నారు.

## కేంద్రమంత్రి శివరాజ్ చౌహాన్‌తో మంత్రి సీతక్క భేటీ

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాస్వరం) :

కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి , మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క భేటీ అయ్యారు. సీతక్క మాట్లాడుతూ తెలంగాణలో పెండింగ్ పనులను వెంటనే క్లియర్ చేయాల్సింది, వెనుకబడిన గిరిజన ప్రాంతాల్లో ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్డు నిర్మించాలని కోరానని అన్నారు. రోడ్డు మార్గం లేని 164కు పైగా ఆదివాసి గిరిజన గూడాలకు రోడ్డు సౌకర్యం కల్పించాలి. అన్ని మారుమూల ఆవాసాలకు ప్రయోజనం చేకూర్చే విధంగా కేంద్రం చర్యలు తీసుకోవాలి. ఆదివాసి ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం కోసం అటవీ శాఖ అనుమతులు ఇచ్చేలా చొరవ చూపాలి. ఆదివాసి ప్రాంతాలకు, మారుమూల ప్రాంతాల రోడ్డు నిర్మాణం కోసం తక్షణ నిధులు మంజూరు చేయాలని కోరానని అన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ సానుకూలంగా స్పందించారని సీతక్క అన్నారు.

## మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లాలకు గత మార్చి నుంచి జీరో విద్యుత్ బిల్లు అమలు చేస్తాం

**కరెంట్ షాక్ తో మరణించిన వారికి సంబంధించి విధాన నిర్ణయం తీసుకుంటాం**

**సబ్ స్టేషన్ ల స్థాయిలో కమిటీలు వేసి విద్యుత్ సమస్యలు పరిష్కరిస్తాం**

**నాగర్ కర్నూల్ లో విద్యుత్ శాఖ అధికారుల సమీక్ష సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**

మహబూబ్ నగర్, జూన్ 25 (ప్రజాస్వరం) :

ఎన్నికల కోడ్ మూలంగా ఉమ్మడి మహబూబ్ నగర్, రంగారెడ్డి జిల్లా వాసులు 2500 యూనిట్ల లోపు విద్యుత్ వినియోగించుకుంటే జీరో బిల్లు సౌకర్యాన్ని పొందలేకపోయారు, ప్రస్తుతం ఎన్నికల కోడ్ ముగిసింది ఆ రెండు ఉమ్మడి జిల్లాల వాసులకు గత మార్చి నుంచే జీరో విద్యుత్ బిల్లు అమలు చేస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. సోమవారం ఆయన నాగర్ కర్నూల్ జిల్లా మన్ననూరు లో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కు చెందిన ఐదు జిల్లాల ట్రాన్స్కో ఎస్సీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ మూలంగా పొందలేకపోయిన జీరో బిల్లును మార్చి నుంచి అమలు చేస్తాం రాష్ట్రంలోని ఇతర ప్రాంతాల వారి మాదిరిగానే లబ్ధి చేకూరుస్తామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. ఇప్పటికే 200 యూనిట్ల లోపు విద్యుత్ సరఫరా వినియోగించుకొని కరెంటు బిల్లు చెల్లించి ఉంటే వారి నగదు మొత్తాన్ని అకౌంట్లో ఉంచుతాం. ఎప్పుడైనా 200 యూనిట్లకు మించి వాడుకున్న సమయంలో వారి అకౌంట్లో ఉన్న నగదును వినియోగించుకుంటామని తెలిపారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువగా విద్యుత్తు సరఫరా చేసాం, గాలి, వాన అన్నిటినీ ఎదుర్కొని మీరు సేవలందిస్తున్నారు అయినా విద్యుత్ శాఖ పై కొద్ది మంది దుష్ప్రచారం చేస్తున్నారు అని డిప్యూటీ సీఎం తెలిపారు. దీనికి వెనుక గ్రామస్థాయిలో రాజకీయ కారణాలు ఒక అంశం కాగా, విద్యుత్ శాఖలోని కింది స్తాయి సిబ్బంది ఆ ప్రచారాలకు ఊతమిస్తున్నారని తెలిపారు. ఈ విషయాలను గమనంలో పెట్టుకొని ఎప్పటికప్పుడు దుష్ప్రచారాలను ఖండించాలని ట్రాన్స్కో ఉన్నతాధికారులకు సూచించారు. ప్రజలకు జవాబుదారీగా పని చేయాలి, నిబద్ధతతో ప్రజలకు ఏం చేస్తున్నామో వివరించాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది సమస్యలు సైతం మీరు ఎందుకు మేము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రాష్ట్ర జిడిపి పెంచడంలో విద్యుత్ శాఖ ది అత్యంత ప్రాధాన్య పాత్ర అని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది ఎంత బాగా పనిచేస్తే రాష్ట్రంలో అంత బాగా ఉత్పత్తి పెరుగుతుంది, ఖజానాకు ఆదాయం సమకూరుతుందని వివరించారు. గ్రామస్థాయిలో జరిగే దుష్ప్రచారాలను సిబ్బంది ఖండించాలి, సిబ్బందికి మేము అండగా ఉంటాం సమిష్టి బాధ్యతతో పని చేద్దాం విద్యుత్ శాఖ సేవలు రాష్ట్ర ప్రజలకు అత్యంత అవసరమని తెలిపారు. వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగం అన్నింటికీ జీవనాధారం విద్యుత్ అని తెలిపారు. సిబ్బంది నిబద్ధతతో పని చేయాలి, ప్రతి విషయాన్ని లోతుగా పరిశీలన చేస్తాను, చెడును తొలగించేందుకు వెనకాడను అని తెలిపారు. కరెంట్ షాక్ తో మరణించిన వారికి పరిహారం అందించడంలో విద్యుత్ శాఖ విఫలం అవుతుందని వినిపిస్తోంది, త్వరలో దీనిపై విధానపరమైన నిర్ణయం తీసుకుంటామని డిప్యూటీ సీఎం తెలిపారు. విద్యుత్ వైర్లు, స్తంభాలు వంగిపో యీ ఉన్నట్టు ఫిర్యాదులు వస్తున్నాయి దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా త్వరలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. విద్యుత్ అధికారులకు ఎమ్మెల్యేలు ఫోన్ చేసి సమస్య చెప్పినప్పుడు అధికారులు వెంటనే స్పందించాలి, ఎమ్మెల్యేలు తెలిపిన సమస్య ఎంతవరకు పరిష్కరించారు వారికి తిరిగి సమాధానం ఇవ్వాలని డిప్యూటీ సీఎం విద్యుత్ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో విద్యుత్ సమస్యకు సంబంధించి %ఖువ, ఌవ, ంవ% స్పందించలేదని బాధపడవద్దు 108 మాదిరిగా ఎవరికి, ఏ ప్రాంతంలో వారికైనా విద్యుత్ సమస్య వచ్చినప్పుడు 1912 నెంబర్ కు ఫోన్ చేయాలని కోరారు. కాల్ సెంటర్ కు వచ్చిన సమస్యను విద్యుత్ అధికారులు వెంటనే పరిష్కరిస్తారని తెలిపారు. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు సబ్ స్టేషన్ ల పరిధిలో కమిటీలు ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు. రాష్ట్ర భవిష్యత్తుకు విద్యుత్ శాఖ జీవనాడి లాంటిదని తెలిపారు. సమీక్ష సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఇంధన శాఖ సీఎం డి %వాహీూ% రి జ్వీ, %ు+ౡాణజూ% సిఎండి ముషారాఫ్ అలీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు శ్రీహరి, వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణరెడ్డి, కూచుకుల్ల రాజేష్, పర్ణిక రెడ్డి, మెగా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తమిళనాడు ఎంపీ తెలుగులో ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాస్వరం) :

తమిళనాడు కాంగ్రెస్ ఎంపీ గోపీనాథ్ లోక్‌సభలో తెలుగు భాషలో ప్రమాణం చేసి అందరినీ ఆకట్టుకున్నారు.కృష్ణగిరి లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరఫున గెలిచిన కె.గోపీనాథ్.. తెలుగు కుటుంబానికి చెందినవారు. తన పూర్వీకులు తమిళనాడులో స్థిరపడడంతో తెలుగునే మాతృభాషగా భావిస్తున్నారు. ప్రమాణ స్వీకారోత్సవంలో గోపీనాథ్ రాజ్యాంగం ప్రతిని చేతిలో పట్టుకుని తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత తమిళంలో థాంక్యూ%ౠ% జై తమిళనాడు అని అన్నారు. తమిళనాడు ఎంపీలంతా ఈరోజు తమిళంలో ప్రమాణ స్వీకారం చేయగా, గోపీనాథ్ మాత్రం తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. గతంలో తమిళనాడు అసెంబ్లీకి పలుమార్లు గోపీనాథ్ ఎన్నికయ్యారు. అసెంబ్లీలో కూడా తెలుగులోనే ప్రమాణ స్వీకారం చేయడంతోపాటు పలు అంశాలపై గోపీనాథ్ మాట్లాడారు. అప్పట్లో తమిళనాడు అసెంబ్లీలో గోపీనాథ్ అడిగిన ప్రశ్నకు మాజీ ముఖ్యమంత్రి జయలలిత కూడా తెలుగులోనే సమాధానం ఇవ్వడం గమనార్హం.

## యువకుడి దారుణ హత్య

కడప, జూన్ 25 (ప్రజాస్వరం) :

కడపజిల్లా ప్రొద్దుటూరులోని ఓఎంఆర్ కాలనీలో మహేశ్వర్ రెడ్డి అనే యువకుడిని హత్య చేసి శవం మాయం చేసిన సంఘటన చోటుచేసుకుంది. నాగరత్నమ్మ, రామచంద్రారెడ్డి ఇద్దరు కొంతకాలంగా సహజీవనం చేస్తున్నారు నాగరత్నమ్మకు ముందు భర్త ద్వారా మహేశ్వర్ రెడ్డి జన్మించాడు.అయితే గత కొద్ది రోజుల నుంచి తన తల్లి నాగ రత్నమ్మ ను కలవకూడదు అని మహేశ్వరరెడ్డి రామచంద్రారెడ్డి కి చెప్తున్నాడు.ఈ క్రమంలోనే గత రాత్రి కూడా గొడవ జరిగినట్లు నాగరత్నమ్మ తెలిపింది.తెల్లవారి చూసేసరికి తన కొడుకు రూమునిండా, బెడ్ పైన రక్తపు మరకలు ఉన్నాయని,ఏమైంది తన కొడుకు ఎక్కడ అని అడుగగా రామచంద్రరెడ్డి సమాధానం చెప్పకుండా వెళ్లిపోయాడని మృతుడు తల్లి నాగరత్నమ్మ తెలిపింది.పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు.

## డ్రం సీడర్ ద్వారా అధిక దిగుబడి



**వెల్దుర్తి, జూన్ 25 (ప్రజాస్వరం) :**

డ్రం సీడర్ ద్వారా వరి సాగు చేయడం వల్ల రైతుకు పెట్టుబడి తగ్గి, అధిక దిగుబడి వస్తుందని మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ తెలిపారు. వెల్దుర్తి మండలం ఎల్కపల్లి గ్రామంలో రైతు తోట నరసింహులు వ్యవసాయ క్షేత్రంలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో డ్రం సీడర్ ద్వారా మంగళవారం వరి విత్తనాలు వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఝాన్సీ మాట్లాడుతూ తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో డ్రమ్స్ చేయడం ద్వారా విత్తనాలు వేయవచ్చని., తద్వారా రైతుకు సమయం ఆదా కావడంతోపాటు పెట్టుబడి సైతం తగ్గుతుందని ఆమె తెలిపారు విత్తనాలు సైతం తక్కువగానే ఉపయోగించుకోవచ్చని ఆమె అన్నారు ఈ డ్రమ్స్ సిడర్ పద్ధతిని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి వందన రైతు తోట నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**హత్నూర, జూన్ 25 (ప్రజాస్వరం) :**



హత్నూర గ్రామంలో అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ మరియు శంకర కంటి ఆసుపత్రి నానక్ రామ్ గూడ హైదరాబాద్ వారు కలిసి సంయుక్తంగా బుధవారం నిర్వహించే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బీవీ శివశంకరరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆపరేషన్ కు అర్హత పొందిన వారికి ఉచిత బస్ సౌకర్యంతో పాటు భోజన సౌకర్యం కల్పించి ఆపరేషన్ చేయబడుతుందన్నారు. కార్యక్రమానికి హత్నూర గ్రామస్తులే కాక చుట్టుపక్కల గ్రామస్తులందరూ ఈ యొక్క సదవకాశాన్ని వినియోగించుకోవాలని అమ్మ స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షులు బి వి శివ శంకర్ రావు తెలిపారు.

## ఎనిమిది అడుగుల భారీ నాగుపాము



**రామయంపేట, జూన్ 25 (ప్రజాస్వరం) :**

చేగుంట మండలం అనంతసాగర్ గ్రామ శివారులోనీ నల్లకుంట సమీపం వ్యవసాయ పొలంలో భారీ నాగుపాములు సంచరిస్తు కనిపించింది. గ్రామానికి చెందిన రైతు పెంద్యాల శంకర్ వ్యవసాయ పొలలో సంచరిస్తున్న భారీ నాగుపామును కనిపించింది, దాంతో పాములు పట్టే నైపుణ్యం కలిగిన చేగుంట గ్రామానికి చెందిన ఎర్ర నాగులు కు సమాచారం అందించారు. పొలంలో సంచారిస్తున్న ఎనిమిది అడుగుల భారీ నాగుపామును ఆయన చాకచక్యంగా పట్టుకొన్నారు. పట్టుకున్నా నాగుపాము ను సమీప అటవి ప్రాంతంలో వదిలివేశారు. ఇంతా పెద్ద నాగు పామును ఇదే మొదటిసారి చూడడం అంటూ చుట్టుపక్కల వారు ఆశ్చర్యంగా చూశారు.

## ప్రజావాణి మొత్తం ధరఖాస్తులు..

**సిద్దిపేట, జూన్ 25 (ప్రజాస్వరం) :**

సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ ఆద్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జిదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జి పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ. ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఒక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 71 దరఖాస్తులు వచ్చాయి.

# ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి





**కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్, జూన్ 25 (ప్రజాస్వరం) :**

విశ్వకర్మ ల కోసం ప్రవేశపెట్టిన ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని జిల్లా ప్రజల వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. మంగళవారం మెదక్ జిల్లా కలెక్టరేట్ లో జిల్లా అధికారుల తో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకాన్ని గురించి పట్టణాలలో , మండలంలో స్వయం సహాయక బృందాలు, పట్టణాభివృద్ధి సంస్థ రిసోర్స్ పెర్సన్స్ ద్వారా విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలనీ అధికారులను ఆదేశించారు . చేతివృత్తుల వారి సంఖ్య గణనీయంగా ఉన్నదని, కమ్మరి కుమ్మరి ,వడ్రంగి, మంగలి, చాకలి, వడ్డెర, అవసలి ,కంసాలి ,కులవృత్తుల వంశ పారపర్యం గా కొనసాగిస్తున్న వారందరినీ విశ్వకర్మలు గా పిలుస్తున్నామని , ఈ క్రమంలో 18 కులవృత్తుల వారి జీవితాల్లో వెలుగు నింపడమే ఈ పథకం యొక్క ఉద్దేశం అని అన్నారు. ముఖ్య ఉద్దేశం చేతివృత్తుల వారందరినీ కళా నైపుణ్యం కాలానుగుణంగా వారి ఉత్పత్తులు వాటి ప్రత్యేకతలు ప్రపంచవ్యాప్తంగా విస్తరించాలని అన్నారు . స్వయం ఉపాధిగా తమ తమ వృత్తిలో చేతి పనిముట్లు ఉపయోగిస్తూ జీవించే వడ్రంగి పనులవారు, ఇనుప పనిముట్లు చేసే కమ్మరి, కంసాలి, చర్మకార వృత్తిలో ని మోచీలు ,వీధుల్లో తిరుగుతూ తాళాలు ఇతర మరమతులు చేసేవారు, బీట కమ్మరీ, బంగారు, వెండి తయారు చేసే అవసలివారు , కుండలు చేసే కుమ్మరి, బుట్టలల్లే మేదరి వారు, ఇంటి నిర్మాణ పనుల్లో ఉండే ఉప్పరి వారు, పొరకలు, తట్టలు చేసే ఎరుకల వారు, బొమ్మలు చేసేవారు, చాకలి, మంగలి ,పువ్వులు అల్లే వారు, దర్జీ , చేపలు పట్టే వలలు తయారు చేసేవారు, మొత్తం 18 కులవృత్తులు ఈ పథకానికి అర్హులు అని తెలియజేశారు. పనిముట్లకు ప్రోత్సాహకం గా 15,000 రూపాయలు అందించడం తో పాటు గుర్తింపు కార్డ్, ధృవీకరణ పత్రం అందజేస్తారని తెలిపారు . మొదటి విడత లక్ష రూపాయల వరకు రుణసదుపాయం గా అందజేస్తారని తిరిగి 18 మాసాలలో చెల్లించాలని, రెండవ విడత రెండు లక్షల వరకు లోన్ అందజేస్తారని, 36 నెలల్లో తిరిగి చెల్లించాలని పేర్కొన్నారు. పి ఏం స్వనిధి , ముద్ర , పి ఏం ఇ జి పి ద్వారా లోన్ పొంది తిరిగి చెల్లించడం లో విఫలమైన వారికీ ప్రధానమంత్రి విశ్వకర్మ పథకానికి అనర్హులని తెలిపారు. నైపుణ్యం పెంపు దాల, డిజిటల్ లావాదేవీల ప్రోత్సాహకం వ్యాపార అవకాశాల పెంపుదలకు సంబంధించిన ముఖ్యంశాలు ఉంటాయి . పిఎం విశ్వకర్మ పోర్టల్ లో వివరాలు పొందుపర్చారని తెలిపారు . సాంప్రదాయ కళలకు నైపుణ్యానికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిరంతరం సంభవిస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకొని ,ఆధునిక పద్ధతులతో శిక్షణ 5 రోజులు నుండి ఏడు రోజుల పాటు శిక్షణ అందిస్తారని , శిక్షణ పొందినవారికి రోజుకు 500 స్టైప%శ%డ అందిస్తారని , ప్రాథమిక కళ నైపుణ్య శిక్షణ, ఆధునిక కళ నైపుణ్యం పెంపు కోసం 15 రోజుల పైచిలుకు శిక్షణ ప్రతిరోజు 500 స్టైప%శీ%డ్ ను అందిస్తారని తెలిపారు. శిక్షణ పొందిన వారికీ నేషనల్ స్కిల్ క్వాలిఫికేషన్ ధృవీకరణ లను అందజేస్తారని అన్నారు. ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా, రేషన్ కార్డు తో , డిజిటల్ సేవా కేంద్రాలలో ఆన్లైన్లో నమోదు చేసుకోవాలన్నారు . గ్రామపంచాయతీ లేదా మున్సిపల్ వారి వివరాలను ధృవీకరిస్తారు. జిల్లా అమలు కమిటీ ఆమోదముద్ర వేస్తుంది .ఎమ్ ఎస్ ఎం ఈ, ఎం ఎస్ డి ఇ బ్యాంకు, తదితర అధికారులతో కూడిన కమిటీ ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఈ పథకంలో భాగంగామెదక్ జిల్లా నుండి 1534 దరఖాస్తులు స్టేజ్ ల వారీగా త్వరితగతిన ప్రణాళిక బద్ధంగా క్లియర్ చేసే విధంగా చర్యలు తీసుకున్నామని వివరించారు .చేతి, కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారిలో సామర్థ్యం మెరుగుపరిచి ఉత్పాదకత నాణ్యత, ఉత్పత్తులను పెంచడం ఈ పథకం ఉద్దేశం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ ఎం ఈ అసిస్టెంట్ డైరెక్టర్ గుల్షన్ సింగ్,జిల్లా పరిశ్రమల శాఖ మేనేజర్ కృష్ణమూర్తి, డి ఆర్డి ఓ శ్రీనివాస్ రావు,పిడి మెప్మా ఇందిరా, ఎస్సీ ఎస్టీ అభివృద్ధి అధికారి విజయ లక్ష్మి, బీసీ అభివృద్ధి అధికారి నాగరాజు, లీడ్ బ్యాంక్ మేనేజర్ నరసింహ మూర్తి , రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ తన వ్యవహా శైలి మార్చుకోలేదు







**ఇందిరాగాంధీ అరాచక పాలన గుర్తుగా బ్లాక్ డే నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ.**

**మెదక్, జూన్ 25 (ప్రజాస్వరం) :**

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన దినాన్ని బ్లాక్ డేగా జరుపుకుంటున్నామని నిజాంబాద్ అర్బన్ ఎమ్మెల్యే దర్పల్ సూర్యనారాయణ అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం ద్వారక గార్డెన్స్ లో ప్రజాస్వామ్యానికి చీకటి రోజు కార్యక్రమాన్ని బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ అధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1975 లో రాజకీయ సంక్షోభం కారణంగా ప్రతిపక్షాల ఐక్యమత్యం కరువు తాండవించి జై ప్రకాష్ నారాయణ ఉద్యమ పిలుపును అణచివేయడం జరిగిందని అన్నారు. ఇందిరాగాంధీ రాచరికపు అలవాట్లకు పత్రికా సామ్రాజ్యాన్ని అపహస్యం చేసి ఈ దేశంలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండాలి అనే ఉద్దేశంతో అర్ధరాత్రి ఎమర్జెన్సీ విధించడం జరిగిందని అన్నారు. పత్రికల కార్యాలయాలకు విద్యుత్ సరఫరా నిలిపివేసి రాజకీయ నాయకులను జైళ్ల కు తరలించి ఎమర్జెన్సీ విధించి కాంగ్రెస్ తత్వాన్ని చాటి చెప్పిందని అన్నారు. ఇందిరాగాంధీ ని ఈ దేశం ఎప్పటికీ క్షమించదు ఇప్పటికీ కూడా కాంగ్రెస్ తన వ్యవహారశైలి మార్చుకోలేదని అన్నారు. ఇంతటి ఘోరాన్ని చేసిన రోజును భారతీయ జనతా పార్టీ చీకటి రోజు గా గుర్తు చేస్తూ బ్లాక్ డే గా ప్రతి జూన్ 25 వ తేదీన బ్లాక్ డేగా పాటిస్తూదాని అన్నారు. మన భావితరాలకు కాంగ్రెస్ వల్ల కలిగే నష్టాలను వివరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, ఓబీసీ మెదక్ జిల్లా అధ్యక్షుడు కాశీనాథ్, రాష్ట్ర నాయకుడు రాగి రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు వీణ, అసెంబ్లీ కన్వీనర్ ఎక్కలదేవి మధు, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రసాద్, వివిధ మండల అధ్యక్షులు, బిజెపి నాయకులు విట్టలేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లి మామతో... కూతురు మొగుడితో మహిళకు ఎంత కష్టమో..

**పాట్నా, జూన్ 25 (ప్రజాస్వరం) :**

కట్టుకున్న భర్త సొంత చెల్లితో పరారయ్యాడు. పుట్టింటికి వచ్చి తల్లికి తన కష్టం చెప్పుకుని కన్నీరు పెట్టుకుంటే.. అత్తింటి వారి నిర్వాకాన్ని కడిగిపారేస్తానంటూ విసురుగా వెళ్లిన ఆమె తల్లి ఎన్నాళ్లైనా తిరిగి రాలేదు. తల్లి, చెల్లి, భర్త.. ఈ ముగ్గురూ ఏమైపోయారో తెలియక కంగారు పడుతున్న ఆ ఇల్లాలికి ఊహించని ట్విస్టులు ఒకటి తర్వాత ఒకటిగా అందాయి. ఎక్కడికి వెళ్లాలో, ఏం చేయాలో తెలియక చివరకు పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించడంతో ఈ విచిత్ర ఘటన వెలుగులోకి వచ్చింది. విచారణలో పోలీసులకు తెలిసిన నిజం మరో బిగ్ బ్రేకింగ్ అయ్యింది. బీహార్‌లోని ముజఫర్‌పూర్‌లోని సక్ర థానా ప్రాంతంలో ఈ ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది.బీహార్‌లోని ముజఫర్‌పూర్ ఫరీద్‌పూర్ గ్రామానికి చెందిన సుధా కుమారి అనే మహిళకు బోచాహన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బిరాజీ భగత్ కుమారుడు ఛోటూ అనే యువకుడితో 2021లో వివాహం జరిగింది. ఈ దంపతులకు ఓ కూతురు ఉంది. వివాహానంతరం వీరి కాపురం కొంతకాలంపాటు సజావుగానే సాగింది. గత కొన్ని నెలలుగా హఠాత్తుగా భర్త ఛోటూ సుధా కుమారితో సోదరితో ఫోన్‌లో మాట్లాడటం ప్రారంభించాడు. కానీ అలా ఫోన్లలో మాట్లాడుకుంటూ వీరిరువురు ప్రేమలో పడ్డారు. గమనించిన సుధ క్యాజువల్‌గా తీసుకుంది. వీరి సంబంధం ఇంత దూరం వెళ్తుందని ఆమె ఊహించలేదు. కానీ ఓ రోజూ భర్త ఛోటు, సోదరి ఉన్నట్టుండి కనబడకుండా పోయారు.ఆ తర్వాత ఆరా తీయగా.. భర్త ఛోటూ జూన్ 2వ తేదీన తన సోదరిని వివాహం చేసుకుని, ఇద్దరూ కలిసి పారిపోయాడని తెలిసి అవాక్కైంది. దీంతో పుట్టింటికి వెళ్లి తల్లి తల్లి ఫూల్ కుమారికి విషయం చెప్పింది. సంగతేంటో తెలుసుకోవడానికి సుధ తల్లి ఫూల్ కుమారి.. ఆమె అత్తవారింటికి వెళ్లి అసలు సంగతేంటో తేల్చుకుని వస్తానని చెప్పి వెళ్లింది. ఇక్కడే కథలో మరో ట్విస్ట్ చోటు చేసుకుంది. అలా వెళ్లిన తల్లి ఎన్ని రోజులైనా తిరిగి రాకపోవడంతో సుధ ఆందోళన చెందింది. తల్లి కోసం వెదుక్కుంటూ మెట్టింటికి వెళ్లగా అక్కడ స్థానికులు చెప్పింది విని ఒక్కసారిగా షాక్‌కు గురైంది. ఎందుకంటే.. సుధ తల్లి తన మామ బిరజి భగత్‌తో కలిసి గ్రామం విడిచి పారిపోయిందని తెలిసింది. వీరిద్దరు కూడా ఢిల్లీలో నివసిస్తున్నట్లు ఎలాగో తెలుసుకుంది. దీంతో ఏం చేయాలో పాలుపోక పోలీసులను ఆశ్రయించింది. తన తల్లి, కట్టుకున్న భర్త ఇద్దరికీ ఫోన్లు చేస్తుంటే ఎవరూ స్పందించడం లేదని.. తన గతేంకానంటూ రోధించింది. తన ఏడాది వయసున్న కూతురితో కలిసి ఇంటింటికి తిరుగుతున్నానని, దయచేసి తనకు సాయం చేయాలని పోలీసులను అభ్యర్థించింది.

# బాలికల విద్య బలోపేతమే ముఖ్య లక్ష్యం









**జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్**

**మెదక్, జూన్ 25 (ప్రజాస్వరం) :**

బాలిక విద్యను బలోపేతం చేయడమే కేజీబివి లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మంగళవారం రేగోడు కేజీబీవీ ని పరిశీలించారు. విద్యార్థినిలకు అందుతున్న బోధనా విధానాన్ని, మెనూ పరిశీలించారు. ముందుగా విద్యార్థినీల, ఉపాధ్యాయుల హాజరు పట్టికలను పరిశీలించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న ఆహార పదార్థాలను మెనూ స్వయంగా పరిశీలించారు. స్టోర్ రూమ్ లను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూరగాయలు పప్పు దినుసులు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉన్నత ప్రాథమిక స్థాయిలలో ప్రాథమిక స్థాయిలో బోర్డింగ్ సౌకర్యాలతో కూడిన రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేయడం ద్వారా సమాజంలోని వెనుకబడిన సమూహాల బాలికలకు నాణ్యమైన విద్య సాధ్యమయ్యేలా మరియు అందుబాటులో ఉండేలా చేయడం కెజీబివియొక్క లక్ష్యం చెప్పారు. విద్యార్థినీల ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలని నాణ్యమైన మెనూ అందించాలని కేజీబీవీ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కేజీబివి ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

**మెదక్ జిల్లా అభివృద్ధిని కాంక్షించాలి**

**టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్**

**మెదక్, జూన్ 25 (ప్రజాస్వరం) :**

ఉద్యోగుల అన్ని రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని అదే క్రమంలో మెదక్ జిల్లా అభివృద్ధిని కాంక్షించాలని టీఎన్జీవో మెదక్ జిల్లా అధ్యక్షులు దొంతి నరేందర్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ జిల్లా కేంద్రం స్థానిక టీఎన్జీవో భవన్లో ఏర్పాటుచేసిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులు గత మూడు సంవత్సరాలుగా ఆర్థిక ఆర్థికేతర అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటున్నారని వాటిని పరిష్కరించే బాధ్యత నూతన ప్రభుత్వం పై ఉందని ఉద్యోగుల సమస్యలపై దృష్టి పెట్టి వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికలలో ఉద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని, అన్ని రకాల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని,, గత ప్రభుత్వంలో పెండింగ్లో ఉన్న మూడు విడుదల కరువు భత్యం నూతన ప్రభుత్వంలో ఒక కరువు భత్యం మొత్తం నాలుగు విడుదల కరువు బత్యం విడుదల చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, ఉద్యోగులకు మెరుగైన పిఆర్సి ఫిట్మెంట్ ప్రకటించాలని, శరతులతో కారుణ్య నియామకాలు పొందిన టైపిస్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని, మెదక్ జిల్లాను చార్మినార్ జోన్ లో చేర్చాలని, నీటిపారుదల శాఖ పర్యవేక్షిక ఇంజనీర్ కార్యాలయము చీఫ్ ఇంజనీర్ సంగారెడ్డి కార్యాలయానికి మార్చాలని, సిద్దిపేట జిల్లాకు తరలించిన ఫారెస్ట్ చీఫ్ కన్జర్వేటివ్ కార్యాలయాన్ని తిరిగి వెనక్కి తీసుకురావాలని తదితర డిమాండ్లపై కార్యవర్గ సమావేశంలో తీర్మానాలు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు. ఉద్యోగుల సమస్యలతో పాటు మెదక్ జిల్లా ప్రజల సంక్షేమంలో మమేకమై వారి ఆకాంక్షలు నెరవేర్చే విధంగా ప్రజా సమస్యలు కూడా తమ బాధ్యతగా భావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ఏకైక సంఘం టీఎన్జీవో అని సంఘ గౌరవాన్ని కాపాడే బాధ్యత మనందరిపై ఉందని తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మినీకి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు గాండ్ల అనురాధ, జిల్లా సహా అధ్యక్షులు ఎండి ఇక్బాల్ పాషా, కోశాధికారి మాణిక్యాల చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు మంగ మనోహర్, ఎండి ఫజులుద్దీన్, కోటి రఘునాథరావు, లీల, సంయుక్త కార్యదర్శులు చిరంజీవాచార్యులు, పంపరి శివాజీ, రాధా, ఆర్గనైజింగ్ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి, క్రీడల కార్యదర్శి గోపాల్, కార్యవర్గ సభ్యులు దోమ మరియ, మెదక్, ఏడుపాయల వనదుర్గ, నర్సాపూర్, చేగుంట మరియు రామాయంపేట యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు ఆరేళ్ల రామా గౌడ్, సూర్య శ్రీనివాస్, కె శేషాచారి, కె అశోక్ రెడ్డి, నిఖిల్ శ్రీనివాస్, నీటిపారుదల శాఖ ఫోరం కార్యదర్శి శ్రీ హర్ష, వసతి గృహ సంక్షేమ అధికారుల సంఘం జిల్లా కార్యదర్శి శేఖర్, సరస్వతి తదితరు ఉద్యోగులు పాల్గొన్నారు.రి




# బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలి

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, జూన్ 25(ప్రజాస్వరం) :**






బలహీనంగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. మంగళవారం అంగన్వాడీల బలోపేతం, పిల్లలకు యూనిఫాంల తయారీ, త్రాగునీరు సరఫరా , టాయిలెట్ల నిర్మాణం లతో పాటు దివ్యాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్‌జెండర్‌ల సమస్యల పరిష్కారం పై మహిళా, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల, ట్రాన్స్ జెండర్ల సాధికారత శాఖ కార్యదర్శి వాకాటి కరుణ వికారాబాద్ జిల్లా కలెక్టర్ కు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లాలోని 1107 అంగన్వాడి కేంద్రాల్లో ఇప్పటికే మంజూరైన వివిధ పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అంగన్వాడి భవనాలకు మరమ్మత్తులు, టాయిలెట్ల నిర్మాణం, తాగునీరు సౌకర్యం ఉండే విధంగా పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. బలహీనంగా, ఎదుగుదల, బరువు తక్కువగా ఉన్న పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు, అంగన్వాడీలలో బాలామృతాన్ని కచ్చితంగా అందించాలని తెలిపారు. సదరం క్యాంప్ ల ద్వారా అర్హులైన దివ్యాంగులకు ధ్రువీకరణ పత్రాలు జారీ అయ్యేలా, అదేవిధంగా జిల్లాలో వీరికి కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ లో రిజర్వేషన్ ప్రాతిపదికన అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో నిర్వహిస్తున్న బాల సదనం, శిశు గృహాలను త్వరలో సందర్శిస్తానని ఆయన తెలిపారు. వయోవృద్ధుల ఖర్చుల నిర్వాహణ కు సంబంధించిన దరఖాస్తుల పెండింగ్ లను వేగవంతంగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులు సూచించారు. ట్రాన్స్ జెండర్లకు సంబంధించిన గుర్తింపు కార్డులను అందించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి వెంకటేశ్వరమ్మ, ఎఫ్ ఆర్ ఓ వెంకటేష్, సఖీ కేంద్రం అధికారి యశోద, బాలల పరిరక్షణ అధికారి ఆంజనేయులు, శిశు గృహ మేనేజర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల పైన విద్యార్థులకు అవగాహన..

**రామయంపేట, జూన్ 25 (ప్రజాస్వరం) :**



నార్సింగ్ ఇటీవల కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా మాదక ద్రవ్యాల వాడకం పెరిగడం, వాటి నియంత్రణ కొరకు ప్రభుత్వం ఉక్కు పాదం మోపడం కనబడుతుంది. మాదక ద్రవ్యాలకు ఎక్కువ శాతం యువత ఆకర్షితులై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. మాదక ద్రవ్యాల నివారణకు పూనుకున్న ప్రభుత్వం పిల్లలలో వాటి పై అవగాహన పెంచడానికి ప్రయత్నాలు చేస్తుంది.



మాదక ద్రవ్యాల పట్ల పిల్లల్లో అవగాహన కొరకు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు మురళీ మోహన్ ఆధ్వర్యం లో విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై వ్యాస రచన, చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్సింగ్ పోలీస్ ఏఎస్ఐ మాణిక్ ప్రభు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాణిక్ ప్రభు విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల జీవితాల పై పడే దుష్పరిణామాలను వివరించారు. చెడు స్నేహాల వల్ల చెడు వ్యసనాలకు ఎక్కువగా అలవాటు పడతారని, స్నేహం చేసే ముందు జాగ్రత్తగా ఉండాలని అన్నారు. ఒక సారి మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన తర్వాత విచక్షణ కోల్పోతారని, వాటికి బానిసలుగా మారి వాటికి సమకూర్చుకోవడానికి అసాంఘిక కార్యకలాపాలు చేయాల్సి వస్తుందని, మత్తులో ఎంతటి నెరమైన చేస్తారని, దానివల్ల బంగారు భవిష్యత్తును కోల్పోయి జైలు పాలు అవుతారని వివరించారు. మాదక ద్రవ్యాలు, ఇతరత్రా చెడు వ్యసనాలతో దూరంగా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏం.ఎన్.ఓ రామకృష్ణా, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పనితీరు ప్రజల మెచ్చేలా ఉండాలి

**వికారాబాద్ జిల్లా ఎస్పీ కే. నారాయణరెడ్డి**






**వికారాబాద్, జూన్ 25 (ప్రజాస్వరం) :**

పోలీస్ అధికారులు, సిబ్బంది పనితీరు ప్రజలు మెచ్చేలా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి సూచించారు. జిల్లాలోని కోడంగల్ పోలీస్ స్టేషన్లో మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలు ఇచ్చే ఫిర్యాదులను బాధ్యతగాస్వీకరించాలని సూచించారు. ఉద్యోగులకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉద్యోగులు క్రమశిక్షణతో పని చేస్తేనే ప్రజల నుండి ప్రశంసలు అందుకుంటారని ఎస్పీ అన్నారు. కొడంగల్ డి.ఎస్.పి, కొడంగల్ సిఐలు ఎస్ఐలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకుముందు కోడంగల్ పిఎస్ లో ఎస్పి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.

# వికారాబాద్ జెడ్పి భవన ప్రారంభోత్సవం నేడు

**రూ.ఐదు కోట్ల వ్యయంతో భవనం నిర్మాణం**

**వికారాబాద్, జూన్ 25 (ప్రజాస్వరం) :**



వికారాబాద్‌లో రూ. ఐదు కోట్ల వ్యయంతో జిల్లా పరిషత్తు కార్యాలయానికి నూతన భవనాన్ని నిర్మించారు. ఈ భవనాన్ని బుధవారం మధ్యాహ్నం ప్రారంభిస్తున్నట్లు జడ్పీ చైర్ పర్సన్ సునీత మహేందర్ రెడ్డి వెల్లడించారు. జడ్పీ భవన నిర్మాణానికి తాను చేసిన కృషి ఎంతో ఉందని ఈ సందర్భంగా జడ్పీ చైర్పర్సన్ సునీత మహేందర్రెడ్డి తెలిపారు. స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మంత్రులు దుద్దిల్ల శ్రీ శ్రీధర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క), ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, శంబిపూర్ రాజు, వికారాబాద్ జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తదితరులు పాల్గొంటారని జడ్పీ చైర్మన్ సునీత మహేందర్ రెడ్డి తెలిపారు.

# పాఠశాలల్లో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలి









**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**కొడంగల్ నియోజకవర్గంలో కలెక్టర్ పర్యటన**

**వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్, జూన్ 25(ప్రజాస్వరం) :**

అమ్మ ఆదర్శ పాఠశాల క్రింద చేపట్టిన పనులను వేగవంతంగా పూర్తి చేయాలని , అమ్మ ఆదర్శ పాఠశాల లో చేపట్టే పనులు నాణ్యత ప్రమాణాలతో కూడుకొని ఉండాలని, పాఠశాలల్లో చేపడుతున్న పనులన్నీటిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. మంగళవారం వికారాబాద్ జిల్లా కోడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జూనియర్ కళాశాల, గోకాఫసల్ వాద్ గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాల, దేవర ఫసల్ వాద్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల లో పెండింగ్ ఉన్న పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, అమ్మ ఆదర్శ పాఠశాల పనులలో నాణ్యత కలిగి ఉండాలని. అమ్మ ఆదర్శ పాఠశాలలో మౌలిక వసతులు కల్పనలో భాగంగా పాఠశాల లో చేపట్టిన త్రాగునీరు, టాయిలెట్స్, మైనర్ మేజర్ రిపేర్లు, బాలికల కోసం టాయిలెట్స్, విద్యుద్దీకరణ పనులు ఇప్పటివరకు ఎన్ని పూర్తయినవి, ఇంకా ఎన్ని చేపట్టవలసి ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పనులు పూర్తి చేశారు , ఇంకా చేయాల్సిన పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ క్లాసు రూమ్స్,టాయిలెట్స్, రన్నింగ్ వాటర్ , కిచెన్ షెడ్ ,త్రాగునీరు , ఎలక్ట్రిసిటీ, పాన్స్ , లైట్స్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ బగిరత వాటర్ సప్లయ్ పైపు లైన్లను పరిశీలించారు. బోర్ ల రిపేర్ వస్తే వెంటనే రిపేరు చే యి%శీ% చాలని, ప్రతిఒక స్కూల్ బిల్డింగ్ ల పై బాగం లో నీరు నిలువ కుండ చర్యలు తీసుకోవాలని ,ఉన్న పేమెంటు లోనే పనులు పూర్తి చేయాలనీ అధికారులకు ఆదేశించారు. అనంతరం దౌల్తాబాద్ ఏం పి డి ఓ కార్యాలయం ను సందర్శించి పంచాయతి సెక్రటరి లు, పాఠశాలల ప్రదాన ఉపాధ్యాయుల తో ఏర్పాటు చేసిన సమావేశం లో అయన మాట్లాడుతూ మీ పరిది లో ఉన్న స్కూల్స్ కు సంబంధించిన పనులు మౌలిక వసతులు త్రాగునీరు, టైలెట్స్ ,లైట్స్, ప్యాన్స్ , మేజర్, మైనర్ రిపేరు పెండింగ్ ఉన్న పనులన్నింటినీ పూర్తి చేయాలనీ ఆదేశించారు. కలె క్టర్ గారితో పాటు ఏంపిడిఓ విజయలక్ష్మి, తహసిల్దారు విజయకుమార్, ప్రదాన ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

## కులాలు, మతాల మధ్య సిచ్చులు పెట్టి తమాషా చూస్తున్న కాంగ్రెస్‌ను నమ్మొద్దు

**ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీకి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిరసన**

**వికారాబాద్ జిల్లా తాండూర్‌లో బిజెపి నేతల నిరసన**



**తాండూరు, జూన్ 25(ప్రజాస్వరం) :**

కాంగ్రెస్ పార్టీ విధించిన ఎమర్జెన్సీకీ 50 సంవత్సరాలు పూర్తి కావడంతో మంగళవారం వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం, అధ్యక్షతన బిజెపి నాయకులు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పరి, రమేష్ కుమార్ ,మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అరాచకాలు ఆనాటి నుండి నేటి వరకు మతాల పేరుతో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టాలని ఆనాడు ఇందిరాగాంధీ కాలము నాటి ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తి కావస్తున్న సందర్భంగా ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వం ఖూనీ చేస్తున్నదని కులాల మధ్య మతాల మధ్య సిచ్చులు పెట్టి తమాషా చూస్తున్నదని అందుకే కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు కూడా నమ్మొద్దని ఆనాడు ఎమర్జెన్సీ టైంలో ప్రజలు ఏ విధంగా కష్టాలు బాధలు, కేసులు అనుభవించారో అందరికి తెలుసునని రమేష్ కుమార్ పేర్కొన్నారు. తాండూర్ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం మాట్లాడుతూ 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ఎమర్జెన్సీ కాలాన్ని ఉదహరిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ అంకుశ విధానాలకు నిరసన తెలుపుతున్నట్లు తెలిపారు. ఎమర్జెన్సీ కాలం నాటి పరిస్థితులను బిజెపి నియోజకవర్గ నాయకులు కృష్ణ ముదిరాజ్ లు ఈ సందర్భంగా ప్రజలకు గుర్తు చేశారు. కార్యక్రమంలో జుంటుపల్లి వెంకట్, కురువ జగదీశ్వర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జడ్చర్ల ఎమ్మెల్యే బాలానగర్ మండల ఆర్ఐ వెంకట్‌రెడ్డిపై దుర్భాషలాడడం బాధాకరం

**ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతుల భూసమస్యలను పరిష్కరించేందు సెలవుల్లో పని చేయడం తప్పా?**

**ఎమ్మెల్యే వైఖరిని ఖండించిన**

**వికారాబాద్ జిల్లా ట్రెసా అసోసియేషన్**

**వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ను రద్దు చేయాలని డిమాండ్**

**వికారాబాద్, జూన్ 25(ప్రజాస్వరం) :**



మహబూబ్ నగర్ జిల్లా బాలానగర్ మండల తహసీల్దార్ కార్యాలయానికి జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి తన అనుచరులతో మొన్న వచ్చి మండల గిర్దావర్ వెంకట్ రెడ్డిని దుర్భాషలాడడం బాధాకరమని, తన అనుచరులు పరుష పదజాలంతో దూశించడం సరికాదని ట్రెసా వికారాబాద్ జిల్లా సంఘం ఆక్షేపించింది. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. సెలవు రోజుల్లో పని ఎలా చేస్తారని రెవెన్యూ ఉద్యోగులను మాట్లాడడం గర్హనీయమని సంఘం అభిప్రాయపడింది. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో రైతుల భూసమస్యల పరిష్కారం కొరకు రాష్ట్రంలోని రెవెన్యూ ఉద్యోగులంతా జిల్లా కలెక్టర్ల ఆదేశాల మేరకు రాత్రి పగలు పని చేస్తున్నారని, ఈ పదిరోజుల్లో పెండింగ్ ధరణి దరఖాస్తులకు నివేదికలు పంపాలని సెలవు రోజుల్లో కూడా పని చేస్తున్నారని ఇటువంటి సమయంలో ఎమ్మెల్యే తహసీల్దార్ ఆఫీస్ కి వెళ్లి సిబ్బందిని ఆవేశంతో దూశించడం వల్ల యావత్ రెవెన్యూ ఉద్యోగులంతా ఆందోళన చెందుతున్నారని ట్రెసా జిల్లా కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే సరైన రెవెన్యూ సిబ్బందిలేక క్షేత్ర స్థాయిలో చాలా పని ఒత్తిడితో రెవెన్యూ ఉద్యోగులు సతమతమౌతున్నారని, అవసరమున్న చోట రిటైర్డ్ ఉద్యోగుల సహకారం తీసుకుంటున్నారని, గత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్ల రెవెన్యూ శాఖకు చాలా నష్టం జరిగిందని దీనివల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, అలాంటి రెవిన్యూ శాఖను ఈ ప్రభుత్వం కాపాడుతుందని ఆశాభావంతో ఉన్నామని ట్రెసా ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ప్రజా ప్రతినిధులంటే మాకు గౌరవం ఉందని, ప్రభుత్వ ఉద్యోగులు కూడా పాలనలో బాగమని వారు గుర్తించాలని కోరారు. బాలానగర్ సంఘటన విషయంలో ఎమ్మెల్యే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, ఆర్ఐ వెంకట్ రెడ్డి సస్పెన్షన్ ను రద్దు చేయాలని ట్రెసా డిమాండ్ చేసింది.

## శనిగరం జలాశయాన్ని సందర్శించిన కలెక్టర్ మను చౌదరి

**కోహెడ, జూన్ 25 (ప్రజాస్వరం) :**

శనిగరం జలాశయాన్ని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి క్షేత్ర స్థాయిలో సందర్శించారు. ఈ జలాశయం 1 టిఎంసి నీటి సామర్థ్యంతో కోహెడ, బెజ్జంకి మండలాల్లో 5100 ఎకరాలకు సాగునీరు అందించడం అలాగే ఇటీవల 2 కోట్ల 78 లక్షల నిర్మాణ వ్యయంతో స్క్రీన్ వాల్ నూ నిర్మించామని ఇరిగేషన్ శాఖ అధికారులు మ్యాపును చూపిస్తూ కలెక్టర్ కు తెలిపారు. జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ మధ్య తరహా జలాశయం రెండు మండలాలలో సుమారు 10 గ్రామాలకు సాగునీరు అందించే ఈ జలాశయాన్ని రక్షణకు సంబంధించి ప్రభుత్వం నుండి అన్ని విధాల సహకారం ఉంటుందని తెలిపారు. ఈ జలాశయం కు నాచురల్ ఫ్లో ఉన్నందున భారీ వర్షాలు కురిసినప్పుడు జలాశయాన్ని ఇరిగేషన్ శాఖ అధికారులు ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలి. ఎక్కడ ఎలాంటి సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అలాగే నీరు మత్తడి నుండి దూకే క్రమంలో పర్యటకులకు లోనికి పోకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలిపారు. కలెక్టర్ వెంట ఇరిగేషన్ శాఖ డీఈ విద్యాసాగర్ కోహెడ తాసిల్దార్ సురేఖ తదితరులు ఉన్నారు.

## అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ అధ్యక్షుడిగా రఘురామ చారి





**మేడ్చల్, జూన్ 25(ప్రజాస్వరం) :**

అఖిల భారతీయ విశ్వకర్మ పరిషత్ మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా సమావేశాన్ని మంగళవారం మేడ్చల్ పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ పట్టణానికి చెందిన అల్వాల రఘురామచారి మేడ్చల్ జిల్లా అధ్యక్షుడిగా నియామకమయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని శివపల్లి రాజేశం,ప్రధాన కార్యదర్శి అణిపెద్ది వేణుగోపాల చారి చేతుల మీదుగా అందుకున్నారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా వడ్ల అశోక్ చారి,ఉపాధ్యక్షులుగా శ్యామ్ రావుచారి,సంయుక్త కార్యదర్శిగా మొనంగిరి శ్రీకాంత్ చారి,కోశాధికారిగా మొలంగిరి బాలరాజు చారి లుగా నియమితులయ్యారు. విశ్వకర్మీయ టింబర్ మరియు సామిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా వడ్ల పండరీ చారి నియామకం అయ్యారు. అనంతరం అధ్యక్షుడు శివపల్లి రాజేశం మాట్లాడుతూ రచమల్ల పున్నమాచార్యులు ఈ పరిషత్ ని వ్యవస్థాపించారన్నారు. గత పది సంవత్సరాల ప్రభుత్వ కాలంలో విశ్వకర్మలకు ఏం జరగలేదన్నారు. ప్రస్తుత రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా విశ్వకర్మల సమస్యలు పరిష్కరించాలని కోరారు. విశ్వకర్మలపై ఫారెస్ట్ అధికారుల దాడులను ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. అనుమతులు, కర్ర సేకరణ తదితర సమస్యల పరిష్కరించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఆదిమూలం రాఘవచారి,బొడ్డిపల్లి చరణ్,సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## హజ్ యాత్రలో ౧౧౮కి చేరిన మృతులు

**న్యూఢిల్లీ, జూన్ 25 (ప్రజాస్వరం) :**


సౌదీ అరేబియాలో ఈ ఏడాది ఎండలు దంచికొడుతున్నాయి.. 50డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవుతుండటంతో ప్రజలు అల్లాడిపోతున్నారు.. తీవ్రమైన వేడి.. ఉక్కపోతలో మాడిమసైపోతున్నారు.. ఈ తీవ్రమైన ఎండల్లోనే హజ్ యాత్ర కొనసాగింది.. ఎండ వేడిమికి హజ్ యాత్రకు వెళ్లిన 1300 మందికి పైగా యాత్రికులు మరణించారు. వారిలో 83 శాతం మంది చట్టవిరుద్ధంగా మక్కాకు వచ్చినవారేనని అధికారులు చెబుతున్నారు. చనిపోయిన వారిలో 98 మంది భారతీయులు కూడా ఉన్నారు. ఈ ఏడాది హజ్ యాత్రకు దాదాపు 22 దేశాల నుంచి పది లక్షల మంది యాత్రికులు రాగా.. సౌదీ అరేబియా పౌరులు 2 లక్షల మందికిపైగా హాజరయ్యారు. ఈజిప్టు నుంచి మరో 10 లక్షలకుపైగా ముస్లింలు తరలివచ్చారు. అయితే ఎండలు, వేడి గాలుల వల్ల యాత్రికులు ఉక్కపోతతో ఊపిరాడక చనిపోయారు. మరణాలు సంభవించిన రోజున రికార్డు స్థాయిలో 53 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. మొత్తం 1301 మంది మరణించగా.. వారిలో 660 మందికి పైగా ఈజిప్టు వాసులు ఉన్నారు. 31 మంది మినహా మిగతావారంతా అక్రమంగా హజ్ యాత్రకు వెళ్లినవారే..అయితే చట్టవిరుద్ధంగా హజ్ యాత్రకు వచ్చిన అనేక మందిని సౌదీ అధికారులు వెనక్కి పంపారు. కొంత మంది ఎలాగోలా మక్కా సహా సమీప ప్రాంతాల్లోని పవిత్ర స్థలాలకు చేరుకున్నారు. అయితే.. వారు ఉండడానికి హొటళ్లు, గూడారులు సహా ఎలాంటి వసతులు లేవు. దీంతో ఎండతాపం నుంచి కాపాడుకునేందుకు వారికి మార్గమే లేకుండా పోయింది. దీనివల్లే మరణాలు ఎక్కువైనట్లు అధికారులు చెబుతున్నారు. హజ్ యాత్ర చరిత్రలో మరణాలు కొత్తేమీ కాదు. ఐదు రోజుల హజ్ యాత్ర కోసం ప్రతి ఏడాది ఏటా దాదాపు 20 లక్షల మంది వరకు సౌదీకి వెళ్తారు. 1990లో హజ్‌యాత్ర సందర్భంగా 1426 మంది చనిపోయారు. 2015 లో మీనాలో తొక్కిసలాట జరిగి 2400 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. అయితే ఈసారి హీట్‌వేవ్‌తో అత్యధిక మంది ప్రాణాలు కోల్పోయారు.

# మీకు మద్యం తాగే అలవాటు ఉందా..?




ఇటీవల కాలంలో మనిషి జీవన శైలిలో ఎన్నో మార్పులు వచ్చాయి. అయితే ఆహారం తినడం.. నీళ్లు తాగడం ఎలా అయితే మనిషి జీవితంలో భాగమైందో.. ఇక మద్యం సిగరెట్ కూడా అలాగే భాగంగా మారిపోయాయి అని చెప్పాలి.నేటి రోజుల్లో చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ కూడా సిగరెట్ మద్యానికి బాగా అలవాటు పడిపోతున్నారు. కొంతమంది బానిసలుగా కూడా మారిపోతున్నారు అని చెప్పాలి. అయితే ఒకప్పుడు మద్యం తాగే వాడిని విచిత్రంగా చూసేది ఈ సమాజం. కానీ ఇప్పుడు ఎవరైనా మద్యం తాగలేదు అని చెబుతున్నారు అంటే వారిని విచిత్రంగా చూడటం చేస్తూ ఉన్నారు.అయితే మద్యపానం అలవాటు కారణంగా కొంతమంది ఆరోగ్య సమస్యలను కొనితెచ్చుకుంటుంటే ఇంకొంతమంది చివరికి కుటుంబం రోడ్డున పడే పరిస్థితికి కారణమవుతూ ఉన్నారు. అయితే మద్యపాన అలవాటు ఏకంగా పుట్టబోయే పిల్లలకు కూడా ప్రమాదకరంగా మారుతుంది అని ఇటీవల ఏ అండ్ ఎం యూనివర్సిటీ పరిశోధకులు వెల్లడించారు. పురుషుడి మద్యపాన అలవాటు అతని భాగస్వామి గర్భం దాల్చడానికి ఆటంకంగా మారుతుందని.. ఒకవేళ ప్రెగ్నెన్సీ సక్సెస్ అయినప్పటికీ పిండం అభివృద్ధిపై నెగటివ్ ఇంపాక్ట్ చూపుతుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రెగ్యులర్గా ఆల్కహాల్ తీసుకునే పురుషుల నుంచి వచ్చే వీర్యం ద్వారా గర్భం దాల్చిన మహిళకు ఎన్నో సమస్యలు ఎదురవుతాయట. పిండం డెవలప్మెంట్ సరిగా ఉండదని డాక్టర్లు నిర్ధారించినప్పుడు మానసికం గా ఇబ్బంది పడే అవకాశం ఉంటుందట. ఇక మద్యపానం అలవాటు కారణంగా పుట్టిన పిల్లల్లో ఫీటల్ ఆల్కహాల్ సిండ్రోమ్, బ్రెయిన్ అండ్ ఫేషియల్ డిఫెక్ట్ వంటి రుగ్మతలు కూడా వచ్చే ప్రమాదం ఉంటుందట. ఇలాంటి రుగ్మతలు శారీరక సమస్యలు, బిహేవియర్ లెర్నింగ్ లాంటి ప్రాబ్లమ్స్ కి కారణం అవుతాయట. అంతేకాదు మద్యం సేవించడం వల్ల స్పర్మ్ కౌంట్ కూడా తగ్గుతుందని సెక్సువల్ డిజాస్టర్లు తలెత్తుతాయని పరిశోధకులు చెబుతున్నారు.

# కీరదోస జ్యూస్‌తో అధిక బరువుకు చెక్..!



ఇప్పటి రోజుల్లో దాదాపు అందరూ ఎదుర్కొంటున్న సమస్య పొట్ట చుట్టూ పేరుకుపోయిన కొవ్వు. శరీరంలో పేరుకుపోవడం వలన అనారోగ్య సమస్యలు మొదలవుతాయి.మన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నబరువు తగ్గించుకోవాలన్నా మనం తీసుకునే ఆహారంలో మార్పు. ఎంతైనాఅవసరం.బరువు తగ్గించుకోవడం ప్రతి ఒక్కరికి అనివార్యంగా మారింది.చాలా మంది ఈ సమస్యతో బాధపడుతు న్నారు. అనేకమందిని ఇబ్బందులకు గురిచేస్తున్నాయి. దీంతో గుండె సంబంధ వ్యాధులు హై బీపీ, డయాబెటిస్ వస్తున్నాయి. అలాంటివారు నిత్యం వ్యాయామం చేయాలి. దాంతోపాటు కింద చెప్పిన విధంగా రోజు తీసుకోవాలి. దీంతో అధిక బరువు బాణపొట్ట సమస్యలు రెండేటి నుంచి విముక్తి లభిస్తుంది. ఈ కీరదోస జ్యూస్ ఎలా తయారు చేసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం.. కీర దోసకాయ తీసుకుని ముక్కలుగా కట్ చేయాలి. ఆ ముక్కల్లో ఒక నిమ్మకాయను పూర్తిగా రసం పిండాలి. ఒక టేబుల్ స్పూన్ అల్లం రసం, రెండు టేబుల్ స్పూన్ల అలోవెరా జ్యూస్, ఒక కప్పు నీటిలో ఆ మిశ్రమం వేయాలి. అనంతరం అన్నిటిని మిక్సీ పడితే జ్యూస్ తయారైనట్టే దీన్ని రోజు తాగడం వల్ల ఎన్నో లాభాలు కలుగుతాయి. అవేంటంటే.. కీరదోస జ్యూస్ ను రోజు తాగడం వల్ల శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. డయాబెటిస్ అదుపులోకి వస్తుంది. బాన పొట్ట కరిగిపోతుంది. శరీరంలో ఉండే విష పదార్థాలు బయటికి వెళ్లిపోయి శరీరం శుభ్రంగా మారుతుంది. శరీరంలో అతిగా ఉండే నీరు తొలగిపోతుంది. సాధారణమైన కీరాలో సాధారణ గుణాలు ఉన్నాయి. కీరా లో శరీరానికి కావాల్సిన అనేక విటమిన్లు ఉన్నాయి. ఈ కీరాలో మెగ్నీషియం, సిలికాన్ తో పాటు ఇంకా అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. ఈ పోషకాలు ఉండటం వల్ల శరీరం అనారోగ్యాల బారిన పడకుండా ఉంటుంది. మనకు రక్షణ కలుగుతుంది. ప్రతిరోజు కొన్ని కీర ముక్కల్ని తినడం వలన బరువు తగ్గుతారు. శరీరంలోని మలినాలు కూడా తొలగిపోతాయి

# చలికాలంలో వాకింగ్ మంచిదేనా..?



వాకింగ్ మన ఆరోగ్యానికి మేలు చేస్తుందనడంలో సందేహం లేదు. ఇది మీ జీవక్రియను పెంచుతుంది. మీ గుండె మరియు మెదడు ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు శరీరాన్ని వెచ్చగా ఉంచుతుంది. బరువును అదుపులో ఉంచుకోవడంలో కూడా వాకింగ్ అద్భుతంగా సహాయపడుతుంది. అయితే, మార్నింగ్ వాక్ వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి అందరికీ తెలిసిందే. అయినప్పటికీ, శీతాకాలం వచ్చిందంటే..చాల మంది వాకింగ్ వెళ్లడం మానుకుంటారు. చలిలో కొందరు తెల్లవారుజామున లేవలేక ఇబ్బంది పడుతుంటారు. , కొందరు వెచ్చని దుప్పట్లు కప్పుకుని బెడ్ మీద నుంచి కిందకు దిగాలంటే కూడా బద్ధకిస్తుంటారు. అదే సమయంలో కొంతమంది చలి నుండి తమను తాము రక్షించుకోవడానికి వాకింగ్‌కు వెళ్లకుండా ఉంటారు. అయితే, మీరు చలికాలంలో వాకింగ్‌కు వెళుతున్నట్లయితే, మీరు కొన్ని విషయాలను గుర్తుంచుకోవాలి. వాకింగ్ వెళ్లే ముందు మీరు మీ దుస్తుల జాగ్రత్తగా ఉండాలి. మిమ్మల్ని మీరు పూర్తి కప్పుకొని చలికాలంలో వాకింగ్ కోసం బయటకు వెళ్లండి. మంచి వెచ్చని దుస్తులను ధరించండి. తల నుండి కాళ్ల వరకు మిమ్మల్ని మీరు కవర్ చేసుకునేలా చూసుకోండి. మీరు గుర్తుంచుకోవలసిన రెండవ విషయం ఏమిటంటే, ఉన్నట్టుండి వేగంగా నడవడం లేదంటే పరుగెత్తడం చేయరాదు. ఇంటి నుండి బయలుదేరేటప్పుడు నెమ్మదిగా నడవడం ప్రారంభించండి.. ఆ తర్వాత మీరు నడకలో వేగాన్ని పెంచుకోవచ్చు. ఇకపోతే, చలిలో ఉదయాన్నే నిద్రలేవడం కొందరికి కష్టంగా ఉంటుంది. అటువంటి పరిస్థితిలో మీరు ఉదయం 8.30 నుండి 9.30 మధ్య లేదా సాయంత్రం 5 నుండి 6 గంటల మధ్య వాకింగ్‌కు వెళ్లాలని నియమం పెట్టుకోండి. ఈ సమయంలో చలి కాస్త తక్కువగా ఉంటుంది. అదే సమయంలో కొంతమంది చలికాలంలో వాకింగ్‌కు వెళ్లకపోవడమే ఉత్తమం.. మీకు గుండె సంబంధిత సమస్యలు, ఆస్తమా లేదా న్యుమోనియా ఉన్నట్లయితే, ఉదయాన్నే వాకింగ్ వెళ్లకండి. దీనితో పాటు, వృద్ధులు కూడా శీతాకాలంలో వాకింగ్‌కు వెళ్లకూడదు.

# సీతాఫలాలను ఎక్కువగా తింటున్నారా..?



మనకు శీతాకాలంలో దొరికే పండ్లలో సీతాఫలం కూడా ఒకటి. చాలామంది ఈ సీతాఫలాలను ఇష్టంగా తింటూ ఉంటారు. కొందరు అయితే కేజీలకు కేజీలు సీతాఫలం పండ్లను లాగించేస్తూ ఉంటారు.సీతాఫలం తినడం మంచిదే కానీ మితిమీరి ఎక్కువగా తింటే మాత్రం ప్రమాదం తప్పదు అంటున్నారు వైద్యులు. ఈ సీతాఫలం తినడానికి తియ్యగా ఎంతో అద్భుతంగా ఉంటుంది. అలాగే సీతాఫలం చెట్టులోని ఆకులు, బెరడు, వేర్లు ఇలా ప్రతి భాగంలో ఎన్నో ఔషధ గుణాలను కలిగి ఉంటుంది. ఈ గుణాలు శరీరంలో వ్యాధి కారకాలను తొలగించడానికి బాగా సహాయపడుతుంది. సీతాఫలంలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. కావున ప్రతిరోజు ఈ పండుని తినడం వలన శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. సీజనల్ గా వచ్చే అనేక వ్యాధులను ఈ సీతాఫలం పండ్లతో సమర్ధవంతంగా ఎదుర్కోవచ్చు. సీతాఫలం పండులో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. దీంతో రక్తంలో హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుంది. దీని ద్వారా అనీమియా వంటి వ్యాధులను దూరం చేసుకోవచ్చు. వంద గ్రాముల సీతాఫలంలో 94 క్యాలరీలు లభిస్తాయి. ఆపిల్, జామ, మామిడి బొప్పాయి బత్తాయి వంటి పండ్లతో పోలిస్తే అందులో క్యాలరీలు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి తక్కువ బరువుతో బాధపడేవారు ప్రతిరోజు సీతాఫలాన్ని ఆహారంగా తీసుకుంటే శరీరానికి శక్తి నిచ్చి బరువు పెరగడంలో సహాయపడుతుంది.సీతాఫలం గుజ్జులో అధికంగా కాల్షియం, మెగ్నీషియం, పొటాషియం ఎక్కువగా ఉంటాయి. క్యాల్షియం ఎముకలు బలంగా ఉండడానికి సహాయపడుతుంది. పొటాషియం రక్త ప్రసరణ వ్యవస్థను మెరుగుపరిచి రక్తపోటుకు దూరంగా ఉంచుతుంది. సీతాఫలం పండులో నియాసిన్ ఎక్కువగా ఉంటుంది. ఇది చెడు కొలెస్ట్రాల్ తగ్గించడానికి సహాయపడుతుంది. తద్వారా గుండె జబ్బులు దీర్ఘకాయ వంటి సమస్యలకు దూరంగా ఉండవచ్చు. సీతాఫలం పండులో ఎసిటోజెనిన్ కెమికల్స్ చర్మ క్యాన్సర్ల నుండి కాపాడుతాయి. అలాగే ఈ పండులో ఉన్న ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి మలబద్దకం, గ్యాస్ట్రిక్ వంటి సమస్యలను తగ్గిస్తుంది.
సీతాఫలంలో అత్యధిక క్యాలరీలు ఉండడం వలన అధిక బరువు సమస్యతో బాధపడేవారు ఈ పండ్లను తినకూడదు. ఎక్కువగా తింటే క్యాలరీలు ఎక్కువగా ఉండడం వలన మరింత బరువు పెరిగే అవకాశం ఉంటుంది. కాబట్టి ఈ పండ్లను అతిగా తినకపోవడం మంచిది.

# నల్ల యాలకులు చేసే మేలు..



నల్ల యాలకులు చేసే మేలు అంతా ఇంత కాదు?నల్ల యాలకులను తీసుకోవడం వల్ల మనకు కలిగే ఆరోగ్య ప్రయోజనాలు గురించి ఇప్పుడు పూర్తిగా తెలుసుకుందాం. వీటిని తీసుకోవడం వల్ల స్త్రీల్లలో రొమ్ము క్యాన్సర్ , అండాశయ క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే శ్వాసకోశ సంబంధిత సమస్యలను తగ్గించడంలో కూడా నల్ల యాలకులు మనకు సహాయపడతాయి. బ్రాంకైటిస్, ఆస్థమా, దగ్గు వంటి శ్వాస సంబంధిత సమస్యలను తగ్గించడంలో నల్ల యాలకులు దోహదపడతాయి. ఒత్తిడి, ఆందోళన వంటి సమస్యలతో బాధపడేటప్పుడు వీటిని తీసుకోవడం వల్ల మచి ఫలితం ఉంటుంది.బీపీ అదుపులో ఉంటుంది. గుండె సంబంధిత సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. అలాగే నల్ల యాలకులను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల జీర్ణశక్తి మెరుగుపడుతుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అల్సర్ వంటి సమస్యలు రాకుండా ఉంటాయి. ఆకలి పెరుగుతుంది. అంతేకాకుండా నల్ల యాలకులను నమలడం వల్ల నోటి ఆరోగ్యం మెరుగుపడుతుంది. నోటి దుర్వాసన తగ్గుతుంది. చిగుళ్ల నుండి రక్తం కారడం, చిగుళ్ల వాపు వంటి సమస్యలు తగ్గుతాయి. అలాగే నల్ల యాలకులను తీసుకోవడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి.నల్ల యాలకుల్లో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. నల్ల యాలకులను ఆహారంలో భాగంగా తీసుకోవడం వల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది. ఇన్ఫెక్షన్ లు, వాతావరణ మార్పుల కారణంగా కలిగే అనారోగ్య సమస్యలు మన దరి చేరకుండా ఉంటాయి. అలాగే వీటిని తీసుకోవడం వల్ల కాలేయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. కాలేయంలో ఉండే మలినాలు, విష పదార్థాలు పూర్తిగా డిటాక్స్ చేయబడతాయి. అలాగే నల్లయాలకులను తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది.ఇలా వీటిలో ఎన్నో ఔషధ గుణాలు, ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయి. వీటిని తీసుకోవడం వల్ల మనం ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు.

# నోటిపూతను ఇలా తగ్గించుకోవచ్చు?

చాలా మందిని కూడా నోటి పూత నోటి పుండ్లు సమస్యలు చాలా ఇబ్బంది పెడుతూ ఉంటాయి.ఇక వీటి కారణంగా మనం సరిగ్గా ఆహారాన్ని కూడా తినలేము. ఈ నోటి పూత కారణంగా ఆహారం తినే సమయంలో విపరీతమైన నొప్పి కలుగుతుంది. నోటిపూత ఉంటే అసలు కారం, మసాలా ఉండే పదార్థాలను తినలేము. కనీసం నీళ్లు కూడా విపరీతమైన ఇబ్బంది కలుగుతుంది. సాధారణంగా నోటిపూత దానంతట అదే తగ్గుతుంది. కొందరు ఆయింట్ మెంట్ లను వాడుతూ ఉంటారు. ఆయింట్ మెంట్ లతో పాటు కొన్ని రకాల చిట్కాలను వాడడం వల్ల నోటిపూత, నోటిలో పుండ్ల సమస్య నుండి చాలా త్వరగా ఉపశమనం కలుగుతుంది. నోటిపూత తీవ్రతను తగ్గించే టిప్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.నోటిపూత, నోటిలో పుండ్లు, నోటి అల్సర్ వంటి సమస్యలతో బాధపడే వారు ఉప్పు, కారం, మసాలాలు తక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. చప్పటి ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవాలి. అలాగే మింగడానికి వీలుగా ఉండే ఆహారాలను తీసుకోవాలి. అదే విధంగా నీటిని ఎక్కువగా తాగాలి.బేకింగ్ సోడా కూడా మనకు ఎంతగానో సహాయపడుతుంది. బేకింగ్ సోడాలో నీటిని కలిపి పేస్ట్ లాగా చేసుకోవాలి. తరువాత ఈ పేస్ట్ ను నోట్లో అల్సర్లపై రాసి రెండు నిమిషాల పాటు అలాగే ఉంచాలి. తరువాత నీటితో నోటిని శుభ్రం చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల నోటిపూత త్వరగా తగ్గుతుంది. అలాగే నోటి పుండ్లపై దూదితో లవంగం నూనెను రాయాలి. ఇలా రాయడం వల్ల నొప్పి తగ్గుతుంది. అలాగే ఆ భాగంలో ఉండే ఇన్ఫెక్షన్ కూడా తగ్గుతుంది.నోటిపూతతో బాధపడే వారు కొబ్బరి నూనెను వాడడం వల్ల కూడా మంచి ఫలితం ఉంటుంది. కొబ్బరి నూనెలో యాంటీ మైక్రో బయాల్, యాంటీ ఇన్ ఫ్లామేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి పుండ్లను తగ్గించడంలో సహాయపడతాయి. నోటిపూతతో బాధపడే వారు కొబ్బరి నూనెను నేరుగా పుండ్లపై రాయవచ్చు లేదా కొబ్బరి నూనెను నోట్లో పోసుకుని ఆయిల్ పుల్లింగ్ చేయవచ్చు. ఎలా చేసిన కూడా మంచి ఫలితం ఉంటుంది.ఉప్పు నీటితో పుక్కిలించడం వల్ల మంచి ఫలితం ఉంటుంది. ఒక గ్లాస్ గోరు వెచ్చని నీటిలో ఒక టీ స్పూన్ ఉప్పు వేసి కలపాలి. తరువాత ఈ నీటిని నోట్లో పోసుకుని అర నిమిషం పాటు పుక్కిలించి ఉమ్మివేయాలి. ఇలా రోజుకు 3 నుండి 4 సార్లు చేయాలి. ఇలా చేయడం వల్ల నోటిపూత సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. అలాగే నోటిలో పుండ్లు, నోటిపూతపై తేనె రాయాలి. తేనెను రాయడం వల్ల మంట, నొప్పి తగ్గుతుంది.

## పచ్చి అరటి పండుతో సులువుగా బరువు తగ్గండి..!

పచ్చి అరటిపండులో అధిక పోషక విలువలు ఉంటాయని ఆహార నిపుణులు అంటున్నారు. దీనిలో విటమిన్ 6, మెగ్నీషియం, ఫాస్ఫరస్ ఇతర పోషకాలు అధికంగా ఉంటాయి.ఈ పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల కలిగే ఉపయోగాలు ఎంటో తెలుసుకుందాం. ప్రతి రోజు పచ్చి అరటిపండు తీసుకోవడం వల్ల ఎన్నో ప్రయోజనలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీనిలో శరీరానికి కావాల్సిన షోషకాలు లభిస్తాయి.. పచ్చి అరటిపండులో అధిక పీచు పదార్థం ఉంటుంది. దీని వల్ల జీర్ణక్రియ వ్యవస్థ మెరుగుపడుతుంది. అంతేకాకుండా బ్లడె షుగర్ లెవల్స్‌ను కూడా అదుపులో ఉంచుతుంది. అధిక బరువు సమస్యతో బాధపడుతున్నవారు రోజు పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారని నిపుణులు చెబుతున్నారు. ఆకుపచ్చ అరటిపండ్లు గుండెకి సహాయపడే అనేక పోషకాలతో నిండి ఉన్నాయి. ఇందులో ఉండే పొటాషియం ఆరోగ్యకరమైన రక్తపోటు సంఖ్యలను నిర్వహించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా యాంటీఆక్సిడెంట్లు మీ శరీరాన్ని ఫ్రీ రాడికల్స్ నుంచి రక్షించడంలో, ఆక్సీకరణ నష్టాన్ని నిరోధించడంలో సహాయపడతాయి. అరటి పండులో షుగర్ లెవల్స్ ఎక్కువగా ఉంటాయి. దీనివల్ల సులువుగా బరువు పెరుగుతారు. దీనికి బదులుగా పచ్చి అరటి పండు తీసుకోవడం వల్ల శరీరం ఆరోగ్యంగా ఉంటుందని ఆర్యోగ నిపుణులు అంటున్నారు.





## సెప్టెంబర్ 6న ఎమర్జెన్సీ మూవీ విడుదల

**అధికారికంగా ప్రకటించిన నటి కంగనా రనౌత్**

బాలీవుడ్ కథానాయిక కంగనా రనౌత్ స్వీయ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం ఎమర్జెన్సీ సినిమా కొత్త విడుదల తేదీని కంగనా ప్రకటించారు. 'దేశంలో అత్యయిక స్థితి ఏర్పడి మంగళవారం నాటికి 49 ఏళ్లు పూర్తయి 50వ ఏడాదిలోకి అడుగుపెడుతున్నాం. అందుకే ఆ చీకటి రోజులకు సంబంధించిన ఈ సినిమా విడుదల తేదీని నేడు ప్రకటిస్తున్నా' అంటూ సెప్టెంబర్ 6న 'ఎమర్జెన్సీ ప్రేక్షకుల ముందుకు రానున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం విడుదల కానున్నట్లు వెల్లడించారు. 'ఎమర్జెన్సీ కంగనాకు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్. 'మణికర్ణిక' తర్వాత ఆమె డైరెక్ట్ చేసిన రెండో సినిమా ఇది. ఈ ప్రాజెక్ట్ కోసం జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ప్రతిభావంతులు పని చేశారు. మొదట ఈ సినిమాను గతేడాది నవంబర్ 24న విడుదల చేయాలని భావించారు. ఆతర్వాత జూన్ 14కు మరోసారి వాయిదా వేశారు. ఇప్పుడు అన్ని పనులు పూర్తికావడంతో సెప్టెంబర్ 6ను ఫిక్స్ చేశారు. గతంలో ఓ సందర్భంలో కంగనా ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. తనకు సంబంధించిన ఆస్తులన్నింటినీ దీనికోసం తనఖా పెట్టినట్లు చెప్పారు. మొదటి షెడ్యూల్ సమయంలో డెంగీ బారినపడి రక్తకణాల సంఖ్య భారీగా పడిపోయినా షూట్‌లో పాల్గొనాల్సి వచ్చిందన్నారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా దీన్ని తెరకెక్కించారు. ఈ చిత్రానికి కంగనా నిర్మాతగానూ వ్యవహరించారు. జయప్రకాష్ నారాయణ్ పాత్రలో అనుపమ్ ఖేర్, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ పాత్రలో శ్రేయస్ తల్పడే కనిపించనున్నారు.

# కల్కిలో చేరడానికి ఏడాది ఆలోచించా : కమల్

ఎన్నో రోజులుగా ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తోన్న 'కల్కి'మరికొన్ని గంటల్లో అంటే ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక ఇందులో ఎంతో శక్తిమంతమైన అశ్వత్థామ పాత్రను బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్ పోషించారు. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ ప్రాజెక్ట్ మొదలైన దగ్గరనుంచి అమితాబ్ వరుస అప్‌డేట్‌లతో అభిమానుల్లో జోష్ పెంచుతూనే ఉన్నారు. తాజాగా ఆయన మరో ఆసక్తికర పోస్ట్ పెట్టారు. అలాగే కమల్‌హాసన్ కూడా ఈ సినిమాను అంగీకరించ డానికి ఏడాది ఆలోచించినట్లు తెలిపారు. 'కల్కి'లో అగ్ర కథానాయకుడు కమల్ హాసన్ విలన్‌గా కనిపించనున్నారు. సుప్రీం యాస్కిన్ పాత్రను ఆయన పోషించారు. తాజాగా ఆయన ఈ సినిమా గురించి మాట్లాడుతూ.. తన పాత్రను అంగీకరించడానికి ఏడాది సమయం తీసుకున్నట్లు తెలిపారు. 'ఈ పాత్ర గురించి చెప్పగానే నాకు స్వీయసందేహం వచ్చింది. నేను దీన్ని చేయగలనా అనిపించింది. గతంలో చాలా సినిమాల్లో విలన్‌గా నటించాను. కానీ, ఇది వాటికి మించినది. భిన్నమైన పాత్ర. అందుకే దీనికి సంతకం చేయడానికి ఏడాది ఆలోచించా' అని చెప్పారు. అమితాబ్ బచ్చన్ తాజాగా తన బ్లాగ్‌లో ఓ పోస్ట్ చేశారు. 'కల్కి రిలీజ్‌కు ముందు రామచరితమానస్ చదవడం ఆనందంగా ఉంది. ఎన్ని యుగాలు గడిచినా కొన్ని శాశ్వతంగా ఉంటాయి. శాశ్వతమైన శాంతి, ప్రశాంతత కోసం నేను ప్రార్థిస్తున్నాను. దీన్ని ఎప్పుడైనా.. ఎవరైనా చదవొచ్చు' అని రాసుకొచ్చారు. అందులోని పద్యాలకు అర్థాలను వివరించారు. ఇక తాజాగా ఈ సినిమా టీమ్ ఇచ్చిన




ఇంటర్వ్యూలో దర్శకుడు నాగ్ అశ్విన్‌పై అమితాబ్ ప్రశంసలు కురిపించిన సంగతి తెలిసిందే. 'కల్కి'లో విజువల్స్ నమ్మశక్యం కావు. అన్నింటినీ తెరపై అద్భుతంగా చూపించారు. ఇంతగొప్ప ప్రాజెక్ట్‌లో భాగమవడం నాకు ఎప్పటికీ మర్చిపోలేని ఓ అనుభవం. నాగ్‌అశ్విన్ ఈ కథ చెప్పి వెళ్లిన తర్వాత 'ఇతను ఏం తింటున్నాడు. ఇంత గొప్పగా రాశాడు' అని నేను చాలాసేపు ఆలోచించాను' అని అన్నారు.

## కల్కి విడుదల రోజు రికార్డు

**అపర్ణా మల్టీప్లెక్స్‌లో ఏకంగా 42 షోలు**

గ్లోబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న తాజా మూవీ కల్కి 2898 ఏడీ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తోన్న ఈ మూవీ ప్రపంచవ్యాప్తంగా 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది చిత్రబృందం. ఇప్పటికే ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా బుకింగ్స్ షురూ అయ్యాయి. హైదరాబాద్‌లో చాలా వరకు మల్టీప్లెక్స్ ఎక్కువ మొత్తంలో షోలు రన్ చేయబోతున్నాయి. కొత్తగా ఓపెన్ చేసిన అపర్ణ సినిమాస్ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ డేనే 42 షోలు ఏర్పాటు చేసింది. ఈ అన్ని షోలకు టికెట్లు అమ్ముడుపోవడంతో అరుదైన రికార్డు నమోదు చేసింది. ఇక రానున్న రోజుల్లో ఎలాంటి ఈ చిత్రం ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. కల్కి 2898 ఏడీ మిడ్ వీక్‌లో విడుదలవుతున్నప్పటికీ బుకింగ్స్ షురూ చేసిన కొన్ని గంటలకే నేషనల్ బెల్ట్‌లో హిందీ వెర్షన్ టిక్కెట్స్ సుమారు 13 వేలకుపైగా అమ్ముడయ్యాయని ఇప్పటికే స్టన్నింగ్ వార్త బయటకు వచ్చింది. ఇక కల్కి 2898 ఏడీ అడ్వాన్స్ సేల్స్ ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే రూ.50 కోట్లు దాటి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ ప్రాజెక్ట్‌ను వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా? బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటిస్తున్నాడు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కల్కితో తెలుగు ప్రేక్షకులను పలకరించనున్న దీపిక


కల్కి 2898 ఏడీ'తో తెలుగు ప్రేక్షకులను నేరుగా పలకరించబోతున్నారు నటి దీపికా పదుకొణె. కొన్నాళ్ల క్రితమే ఆమె టాలీవుడ్‌లో నటించారుగానీ ఆ సినిమా విడుదలకు నోచుకోలేదు. మోడల్‌గా రాణించే సమయంలోనే ప్రముఖ కంపెనీల యాడ్స్‌లో నటించడంతోపాటు పలు 'ఫ్యాషన్ వీక్స్'లో పాల్గొనేవారు. బికినీ ధరించి, కింగ్ ఫిషర్ క్యాలండర్‌కు పోజులివ్వడం అప్పట్లో హాట్ టాపిక్. సంగీత దర్శకుడు హిమేశ్ రేష్మియాతో కలిసి నటించిన 'నామ్ హై తేరా' మ్యూజిక్ వీడియో శ్రోతల్ని విశేషంగా అలరించింది. ఉపేంద్ర హీరోగా తెరకెక్కిన కన్నడ చిత్రం 'ఐశ్వర్య' (2006)తో హీరోయిన్‌గా తెరంగేట్రం చేశారు. అది తెలుగు హిట్ మూవీ 'మన్మథుడు'కు రీమేక్‌గా రూపొందింది. ఇక్కడ సోనాలీ బింద్రే పోషించిన పాత్రలో అక్కడ దీపిక నటించారు.దీపిక తొలి బాలీవుడ్ సినిమా 'ఓం శాంతి ఓం' ఆమె జీవితాన్ని మలుపు తిప్పింది. షారుక్ ఖాన్-దీపికలను 'సూపర్ హిట్ జోడీ' అని పిలవడం ఆ చిత్రంతోనే ఆరంభమైంది. చిత్ర పరిశ్రమ ఇతివృత్తంగా తెరకెక్కిన ఈ మూవీలో ఈ ఇద్దరూ ద్విపాత్రాభినయం చేశారు. 'హీరోయిన్' పాత్రలో ఒదిగిపోయేందుకు దీపిక పడిన శ్రమ వృథా పోలేదు. ఉత్తమ నటిగా ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకున్నారు. ఆ తర్వాత, ఇదే కాంబినేషన్‌లో వచ్చిన 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'హ్యాపీ న్యూ ఇయర్', 'పఠాన్' సైతం మంచి విజయాల్ని అందుకున్నాయి. 'బాజీరావు మస్తానీ', 'పద్మావత్' వంటి హిస్టారికల్ మూవీస్ ఆమెను బాలీవుడ్‌లో ప్రత్యేకంగా నిలిపాయి. యాసిడ్ దాడి బాధితురాలిగా నటించిన 'ఛపాక్' విమర్శకుల ప్రశంసలు అందుకుంది. షారుక్, అమితాబ్ బచ్చన్, అక్షయ్ కుమార్ ఇలా అగ్ర నటుల సరసన నటించినా.. కథ నచ్చితే యంగ్ హీరోలతో ఆడిపాడేందుకూ ముందుంటానని 'చెప్పకనే చెప్పారు. 'ధమ్ మారో ధమ్', 'బాంబే టాకీస్'లాంటి సినిమాల్లోని ప్రత్యేక గీతాలతోనూ ఉర్రూతలూగించారు. ఆంగ్ల చిత్రాలు 'రైడింగ్ ఫానీ', 'త్రిబుల్ ఎక్స్: ది రిటర్న్ ఆఫ్ గ్జాండర్ కేజ్'లతో అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారు. ఇన్నేళ్ల తర్వాత 'కల్కి'తో అలరించేందుకు సిద్ధంగా ఉన్నారు. ప్రభాస్ హీరోగా దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కించిన ఈ సైన్స్ ఫిక్షన్ మూవీతో అలరించ బోతున్నారు.



## సల్మాన్, రజనీలతో అట్లీ మల్టీస్టారర్



'జవాన్' విజయం తర్వాత దర్శకుడు అట్లీ చేయనున్న చిత్రంపై స్పష్టత వస్తోంది. ఆయన సల్మాన్ ఖాన్‌తో ఓ మల్టీస్టారర్ చేసేందుకు సమాయత్తమవుతున్నారు. ఇందులో మరో హీరోగా దక్షిణాది నటుణ్ని తీసుకోనున్నట్లు ఇప్పటికే వార్తలొచ్చాయి. ఇప్పుడీ పాత్ర కోసం అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌ను రంగంలోకి దింపనున్నట్లు సమాచారం అందుతోంది. ప్రస్తుతం ఈ విషయమై రజనీతో చర్చలు జరుగుతున్నట్లు తెలిసింది. అన్నీ అనుకున్నట్లు జరిగితే ఇది భారతీయ చిత్రసీమలో మరో క్రేజీ మల్టీస్టారర్‌గా నిలవనుంది. ఇప్పటికే ఈ చిత్ర స్క్రిప్ట్ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. వచ్చే ఏడాదిలో సినిమాని పట్టాలెక్కించనున్నట్లు తెలుస్తోంది. దీన్ని సన్‌పిక్చర్స్ పతాకంపై కళానిధి మారన్ నిర్మించనున్నారు. ప్రస్తుతం రజనీ నటించిన 'వేట్టయాన్' విడుదలకు సిద్ధమవుతుండగా.. 'కూలీ' చిత్రీకరణ ప్రారంభించుకోవాల్సి ఉంది.



Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154